నిర్భయవార్త

సంపాదకీయం

ఆదివారం 13 సెప్టెంబర్ 2026

# బ్యాంకుల్ని కాపాడే సమ్మె!?

దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు శుక్రవారం సమ్మెతో మొదలుపెట్టిన పోరాటం, సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల సమ్మెగా, అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెగా విస్తరించనుంది. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్‌బియు) పిలుపు మేరకు తొమ్మిది యూనియన్లకు చెందిన లక్షలాది మంది ఉద్యోగులు, అధికారులు ఈ ఆందోళనలో పాల్గొంటున్నారు. వారంలో ఐదు రోజుల పని, పనితీరు ఆధారిత ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకం ఉపసంహరణ, పెన్షన్ సవరణ వంటి తక్షణ డిమాండ్లతో పాటు, ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీనాలను వ్యతిరేకిస్తూ ఈ సమ్మెకు పిలుపునిచ్చారు. ఇది కేవలం వేతనాలు, సెలవుల కోసం జరుగుతున్న పోరాటం కాదు. బ్యాంకింగ్ వ్యవస్థను ప్రజల సేవకు కొనసాగించాలని, కొద్దిమంది కార్పొరేట్ సంస్థల లాభాలకు అప్పగించరాదన్న విధాన పరమైన డిమాండ్‌తో జరుగుతున్న ఆందోళన కావడం ముదావహం. సమ్మెలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు, అధికారులకు అభినందనలు. కోట్లాది మంది సామాన్యుల పొదుపులు, పెన్షన్లు, ప్రభుత్వ పథకాల చెల్లింపులు, రైతులు, చిన్న వ్యాపారులు, విద్యార్థుల రుణాలు అన్నీ ఈ బ్యాంకుల ద్వారానే నడుస్తున్నాయి. అందుకే బ్యాంకులు కేవలం వ్యాపార సంస్థలు కావు; దేశ ఆర్థిక, సామాజిక వ్యవస్థకు వెన్నెముక వంటివి. అలాంటి వ్యవస్థను బలోపేతం చేయాల్సింది పోయి, శాఖల మూసివేత, విలీనాలు, ప్రైవేటు మూలధనానికి ద్వారాలు తెరవడం ద్వారా పాలకులు బలహీనపరుస్తున్నారు. బ్యాంకులు విలీనమై పరిమాణంలో పెద్దవి కావచ్చు గానీ, గ్రామీణ ప్రాంతాల్లో సేవలు మెరుగుపడతాయన్న గ్యారంటీ లేదు. శాఖలు తగ్గితే మారుమూల ప్రాంతాల ప్రజలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బంది పడతారు. సిబ్బంది కొరత సేవల నాణ్యతను దెబ్బతీస్తుంది. ఈ సమ్మెకు మరో పార్శ్వం.. కార్పొరేట్ రుణాల మాఫీ గణాంకాలు. 2015–16 నుంచి 2023–24 మధ్య దాదాపు రూ. 12.3 లక్షల కోట్ల రుణాలు మాఫీ కాగా, ప్రభుత్వ రంగ బ్యాంకులు గత ఐదున్నర సంవత్సరాల్లో రూ. 6.15 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసినట్లు స్వయంగా పార్లమెంటుకు సమాచారం ఇచ్చారు. మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థలో రూ. 18 లక్షల కోట్లకు పైగా బకాయిలు రద్దయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇదే సమయంలో సామాన్యుడి రుణభారం మాత్రం ఎందుకు తగ్గడం లేదన్నది సమ్మెకారులు లేవనెత్తుతున్న సూటి ప్రశ్న. పెద్ద కార్పొరేట్ సంస్థలకు రుణమాఫీ వరాలు, సామాన్యుడికి మాత్రం కొద్దిపాటి ఆలస్యానికే జరిమానాలు, వసూళ్లకై జప్తులు. ఈ వైరుధ్యమే వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తోంది. నడమంతర సిరిగాళ్ల ఎగవేత రుణాల భారాన్ని అంతిమంగా ప్రజల పన్నుల సొమ్ముతోనే భర్తీ చేయాల్సి వస్తే, లాభాలు బడాబాబుల పరం కాగా నష్టాలు మాత్రం సమాజం మీద పడుతున్నాయి. ఖాళీగా ఉన్న శాశ్వత ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులను నియమించడం తగదు. సరైన వేతనాలు, భద్రత లేని ఇలాంటి తాత్కాలిక కొలువులు యువతకు మేలు చేయవు సరికదా, దీర్ఘకాలంలో బ్యాంకింగ్ సేవల నాణ్యతనే దెబ్బతీస్తాయి. అదే సమయంలో ప్రైవేటు, కార్పొరేట్ రంగ అనుభవం ఉన్నవారిని బ్యాంకుల మేనేజింగ్ డైరెక్టర్లు, ఉన్నతాధికారులుగా నియమించడం, విదేశీ పెట్టుబడులకు మరిన్ని అవకాశాలు కల్పించడం వంటి ధోరణులు బ్యాంకుల మూలధనాన్ని క్రమంగా ప్రైవేటు చేతుల్లోకి మళ్లించే ప్రమాదాన్ని సూచిస్తున్నాయి. యాభై ఏడేళ్ల క్రితం జరిగిన బ్యాంకుల జాతీయీకరణ బ్యాంకింగ్ సేవలను గ్రామాలకు చేర్చింది. వ్యవసాయ రుణాలు, చిన్న పరిశ్రమల రుణాలు, విద్యా రుణాలకు ఊతమిచ్చింది. ఆ సేవా లక్ష్యాన్ని పక్కనపెట్టి, బ్యాంకులను కేవలం లాభార్జన సాధనాలుగా మార్చే ప్రయత్నం జరిగితే, అభివృద్ధి నమూనానే తలకిందులవుతుంది. అభివృద్ధి అంటే జిడిపి సంఖ్యలు పెరగడం మాత్రమే కాదు. రైతుకు, చిన్న వ్యాపారికి, విద్యార్థికి సకాలంలో రుణం అందడం, సామాన్యుడి పొదుపు సురక్షితంగా ఉండటం, ఉద్యోగికి గౌరవప్రదమైన పని పరిస్థితులు లభించడం కూడా అభివృద్ధి కొలమానాలే. బ్యాంకు ఉద్యోగుల సమ్మె వల్ల సామాన్య ప్రజలకు తాత్కాలిక ఇబ్బందులు ఎదురుకావచ్చు. చెక్కుల క్లియరెన్స్, శాఖాపరమైన లావాదేవీలు ఆలస్యం కావచ్చు. అయితే దీర్ఘకాలంలో ఈ పోరాట ఫలితం సామాన్యులకే మేలు చేస్తుందని గుర్తించాలి. ఖాళీ పోస్టుల భర్తీ, ప్రభుత్వ రంగ బ్యాంకుల విస్తరణ, పారదర్శకమైన రుణ విధానం, కార్పొరేట్ గద్దలపై కఠిన చర్యలు.. ఇవే సరైన బ్యాంకింగ్ సంస్కరణలు. ప్రజల సొమ్మును కార్పొరేట్ ప్రయోజనాలకు అప్పగించే విధానాలను నిలువరించే కర్తవ్యం నేటి పౌర సమాజపై ఎంతైనా ఉంది. బ్యాంకింగ్ వ్యవస్థ ఖచ్చితంగా ప్రజల కోసమే, తప్ప కొద్దిమంది కార్పొరేట్ల లాభార్జనల కోసం కాదు.

# అత్యవసర వైద్య వ్యవస్థను బలోపేతం చేయాలి

## (గోల్డెన్ అవర్లో ప్రతి నిమిషం కీలకమే...)

విపత్తు ప్రభావాన్ని కేవలం ఎంతమంది ప్రాణాలు కోల్పోయారనే సంఖ్యతో కొలవలేం. ప్రమాదం జరిగిన క్షణం నుంచి ప్రాణాలతో బయటపడిన వారికి ఎంత వేగంగా, ఎంత సమర్థంగా వైద్య సహాయం అందిందన్నదీ ఒక నగరం ఎంత సన్నద్ధంగా ఉందో చెప్పే ముఖ్యమైన ప్రమాణం. ఢిల్లీలోని సత్య నికేతన్‌లో ఇటీవల జరిగిన భవన కూల్చివేత ఘటన ఏడుగురి ప్రాణాలను బలిగొన్న నేపథ్యంలో, పట్టణ విపత్తు నిర్వహణలో మరో కీలక అంశంపై దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది---ఘటనాస్థలం నుంచి ఆసుపత్రి వరకు అత్యవసర వైద్య సేవలు ఎంత వేగంగా, సమన్వయంతో పనిచేస్తున్నాయి? భారతదేశం అత్యవసర స్పందన వ్యవస్థలో గణనీయమైన పురోగతి సాధించింది. అయితే పెరుగుతున్న నగరాలు, జనాభా సాంద్రత, వాహన రద్దీ, ఎత్తైన భవనాలు, పారిశ్రామిక కార్యకలాపాల నేపథ్యంలో ఈ వ్యవస్థను మరింత వేగవంతంగా, సమన్వయంతో, వైద్యపరంగా సమర్థంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. అంబులెన్స్‌ను కేవలం రోగిని తరలించే వాహనంగా కాకుండా, ఆసుపత్రికి ముందే చికిత్స ప్రారంభించే తొలి వైద్య కేంద్రంగా చూడాలి. ఈ అవసరాన్ని రహదారి ప్రమాదాల గణాంకాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. 2022లో దేశంలో 4,61,312 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. వాటిలో 1,68,491 మంది మరణించగా, 4.43 లక్షల మందికి పైగా గాయపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆసుపత్రికి చేరుకునే సమయం మాత్రమే కాదు, ఆసుపత్రికి చేరుకునే ముందు అందే వైద్య సహాయం కూడా ప్రాణాలను కాపాడటంలో కీలకం. అందుకే వైద్య రంగంలో ప్రాచుర్యం పొందిన 'సువర్ణ గంట' భావనను ప్రజా విధానంలోనూ ఆచరణలోకి తీసుకురావాలి. తీవ్రమైన రక్తస్రావాన్ని నియంత్రించడం, శ్వాస మార్గాన్ని సురక్షితంగా ఉంచడం, ఆక్సిజన్ అందించడం, వెన్నెముక గాయాలను స్థిరీకరించడం, గుండె ఆగిపోయినప్పుడు పునరుజ్జీవన చర్యలు ప్రారంభించడం వంటి ప్రాథమిక చర్యలు అంబులెన్స్‌లోనే ప్రారంభం కావాలి. అందువల్ల అంబులెన్సుల సంఖ్యతో పాటు శిక్షణ పొందిన అత్యవసర వైద్య సిబ్బంది సంఖ్య, వారి నైపుణ్యం, పరికరాల నాణ్యత కూడా ముఖ్యమే. సాంకేతికత ఈ వ్యవస్థను మరింత సమర్థంగా మార్చగలదు. అంబులెన్సులను నగరాల రవాణా నియంత్రణ వ్యవస్థలతో అనుసంధానించి, అవసరమైనప్పుడు ట్రాఫిక్ సిగ్నళ్లను సమన్వయం చేయాలి. ప్రత్యక్ష స్థాన నిర్ధారణ, కృత్రిమ మేధ ఆధారిత మార్గ ఎంపిక, అత్యవసర ఆసుపత్రుల పడకల సమాచారం, అంబులెన్స్ బయలుదేరిన వెంటనే ఆసుపత్రికి రోగి పరిస్థితిపై సమాచారం పంపే వ్యవస్థలను విస్తరించాలి. అంబులెన్స్ ఆసుపత్రి గేటు వద్దకు చేరుకునేలోపే వైద్య బృందం సిద్ధంగా ఉండేలా చేయడం అత్యవసర వైద్యంలో తదుపరి పెద్ద ముందడుగు కావాలి. ఇక సమన్వయం మరింత కీలకం. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, విపత్తు స్పందన బృందాలు, పురపాలక సంస్థలు, అంబులెన్స్ సేవలు, ఆసుపత్రులు వేర్వేరుగా కాకుండా ఏకీకృత అత్యవసర నియంత్రణ వ్యవస్థలో పనిచేయాలి. భవనం కూలడం, అగ్ని ప్రమాదం, భారీ రోడ్డు ప్రమాదం, బహుళ ప్రాణనష్టం వంటి పరిస్థితులపై నగర స్థాయిలో క్రమం తప్పకుండా సంయుక్త విన్యాసాలు నిర్వహించాలి. వాస్తవ విపత్తు సంభవించే ముందు వ్యవస్థలోని లోపాలను గుర్తించడానికి ఇవి ఉపయోగపడతాయి. ప్రజల భాగస్వామ్యం కూడా అంతే అవసరం. పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, పరిశ్రమలు, అపార్ట్‌మెంట్ సముదాయాల్లో ప్రాథమిక ప్రాణరక్షణ, రక్తస్రావ నియంత్రణ, గుండె పునరుజ్జీవన చర్యలు, సురక్షిత తరలింపు వంటి అంశాల్లో శిక్షణ పొందిన స్వచ్ఛంద బృందాలను ఏర్పాటు చేయవచ్చు. అత్యవసర సిబ్బంది చేరుకునే వరకు ఈ తొలి స్పందన ప్రాణరక్షణలో కీలకంగా మారుతుంది. సత్య నికేతన్ వంటి ఘటనలు మన అత్యవసర వైద్య వ్యవస్థలో లోపాల కోసం వెతకడానికే పరిమితం కాకుండా, తదుపరి స్థాయి సామర్థ్యాన్ని నిర్మించేందుకు అవకాశాలుగా మారాలి. వేగవంతమైన అంబులెన్స్ స్పందన, శిక్షణ పొందిన సిబ్బంది, సాంకేతిక సమన్వయం, ఆసుపత్రుల ముందస్తు సిద్ధత, ప్రజల ప్రాథమిక వైద్య నైపుణ్యం---ఈ ఐదు అంశాలు కలిసినప్పుడే సమగ్ర అత్యవసర వైద్య వ్యవస్థ ఏర్పడుతుంది. విపత్తు ఎప్పుడు వస్తుందో మన చేతుల్లో ఉండకపోవచ్చు. కానీ అది వచ్చినప్పుడు మన స్పందన ఎంత వేగంగా ఉండాలన్నది మన చేతుల్లోనే ఉంది. శిథిలాలను తొలగించే వేగం మాత్రమే నగర సామర్థ్యానికి కొలమానం కాదు; గాయపడిన వ్యక్తికి ప్రాణరక్షణ చికిత్స అందించే వేగమే నిజమైన మానవ భద్రతకు ప్రమాణం. ప్రతి నిమిషం ఆలస్యం ఒక అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం; ప్రతి నిమిషం ముందడుగు ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం.

(హెచ్. ప్రతాప్)

# అమిత్ షా అసలు స్వరూపం

లోక్‌సభ వర్షాకాల సమావేశాల మొత్తం కాలంలో అమిత్ షా గైర్హాజరు కావడం అత్యంత విడ్డూరమైంది. ఆయన పార్లమెంటు ప్రాంగణంలోనే వున్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగానే సభకు దూరంగా ఉండిపోయారు. పార్లమెంటుకు నిరసన ప్రదర్శనగా వెళ్తున్న విద్యార్థులు, యువతపై జంతర్ మంతర్ వద్ద జరిగిన అమానుషమైన దాడులు తీవ్ర ఆగ్రహావేశాలకు దారితీశాయి. దాంతో మొత్తం ప్రతిపక్షాలు హోం మంత్రి నిర్దిష్ట సంజాయిషీ ఇవ్వాలని ఒక్కుమ్మడిగా పట్టు పట్టడం ఆయనను ఇరాకటంలో పడేసింది. ఢిల్లీ పోలీసులు అలాగే రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ప్రదర్శించిన విషపూరితమైన క్రూరత్వాన్ని స్వతంత్ర సిటిజన్ జర్నలిస్టులు, యూట్యూబర్లు యథాతథంగా నమోదు చేశారు. ముల్లుల లాఠీలు, పెల్లెట్ తుపాకులను ప్రయోగించడంతో దాదాపు డజను మంది కార్యకర్తలు గాయపడ్డారన్న విషయం ఫక్కా వైద్యపరమైన ఆధారాలతో రుజువైంది. ఢిల్లీ పోలీసులు, హోం మంత్రిత్వ శాఖ మొదట్లో దీనిని తీవ్రంగా ఖండించినప్పటికీ ఈ వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఆందోళన ఎంతమాత్రం శాంతియుతంగా జరగలేదని అంటున్నా దాన్ని నిరూపించే ఎలాంటి సాక్ష్యాధారాలనూ వారు చూపించలేకపోయారు. మహిళా నిరసనకారుల మర్మాంగాలపై లాఠీలతో దాడి చేయడం పోలీసు దౌర్జన్యకాండలో అత్యంత దారుణమైన మరో పార్శ్వంగా బయటికొచ్చింది.

### అమిత్ షా పాత్ర

ఈ ఘర్షణ సమయంలో, యూనిఫాంలో వున్న అనేకమంది భద్రతా సిబ్బంది తమ పేరున్న కార్డులను పెట్టుకోలేదని కూడా స్పష్టమైంది. ఈ అనామోదయోగ్యమైన, చట్టవిరుద్ధమైన పద్ధతులకు పాల్పడాలన్న వారి రహస్య పథకాలు దీన్నిబట్టి బహిర్గతమైనాయి. సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్దిష్ట ఆదేశాలకు విరుద్ధమైన చర్యలకు పోలీసులు పాల్పడ్డారు. ఇన్ని అణచివేత చర్యలకు పాల్పడినప్పటికీ, నిరసన తీవ్రతను అడ్డుకోవడం, వెనక్కి మళ్లించడం, తొక్కి పట్టడంగానీ సాధ్యపడలేదనే వాస్తవం మాత్రం చెరిగిపోయేది కాదు. వాస్తవానికి, జంతర్ మంతర్ ఘటన దేశవ్యాప్తంగా విస్తృతమైన నిరసనల ప్రజ్వలన పరంపరలకు దారితీసింది. ఈ నిరసనల కారణంగా నాటి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ప్రభుత్వం అంగీకరించక తప్పని పరిస్థితి ఏర్పడింది. సహజంగానే, ఇది ప్రతిపక్షాలు ప్రభుత్వ జవాబుదారీతనం కోసం పట్టు పట్టేందుకు కావలసిన స్థైర్యం సమకూర్చింది. ఇక్కడే అమిత్ షా పాత్ర నిర్ణీతంగా ముందుకొచ్చింది. పహల్గామ్ ఘటనలో జరిగినట్టుగా ఇప్పుడాయన, తన నిర్దిష్ట బాధ్యత నుండి తప్పించుకోవడాన్ని అనుమతించేందుకు ప్రతిపక్షాలు సిద్ధం కాలేదు. ఏదో పైపైన పొంతన లేకుండా కంటి తుడుపు తరహాలో దాటవేత వివరణ కాకుండా, ఢిల్లీ పోలీసుల హింసాకాండకు ఎవరు ప్రేరకులనే దానిపై కచ్చితమైన సమాధానం కావాలని వారు పట్టుపట్టారు. ఇందుకు బాధ్యత ఎవరిదనే విషయం అత్యంత స్పష్టం. బాధ్యతను ఇతరులపైకి నెట్టి తప్పించుకునే అవకాశం అస్సలు లేదు. అందుకే, అమిత్ షా ఇలా చేశారన్నమాట. అయితే, పరిస్థితుల్లోనూ, ప్రజల ధోరణిలోనూ ఈ లోగా మార్పు వచ్చిందన్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించలేకపోయింది. భయం కరిగిపోయింది. సమిష్టి సాహసం స్పష్టంగా ప్రత్యక్షమైంది. దీనివల్ల ప్రభుత్వం తన నిస్సహాయ నిస్పృహలో పడిపోయింది. మోడీ చెప్పుకొచ్చిన 'హోమియోపతి మందు', 'దిమాగీ నక్సల్స్' గురించి మాట్లాడటం తప్ప వారికి గత్యంతరం లేకుండా పోయింది. ఇది హింసాకాండకు పిలుపునివ్వడం పీట వేయడం తప్ప ఏ మాత్రం ఉపేక్షకు తావు లేదని కూడా తేలిపోయింది. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో మోడీ ఒక కొత్త 'స్వచ్ఛంద పౌర దళం' ఏర్పాటు గురించి కూడా ప్రస్తావించారు. అది హిట్లర్ తాలూకూ 'ఎస్.ఎస్' దళంలా ఉంటుందా అనేది ఎవరైనా ఊహించుకోవలసిందే.


### 'స్వతంత్ర' ప్రకటన

అయితే ప్రభుత్వం, మరీ ముఖ్యంగా అమిత్ షా అనుసరిస్తున్న తప్పుడు విధానాల్లో ఇంకా నిర్దాక్షిణ్యమైన మరిన్ని అంశాలను ఎండగట్టవలసే వుంది. స్వతంత్ర భరద్వాజ్ స్వయంగా ఒక ఒప్పుకోలు పాడ్‌కాస్ట్ విడుదల చేశాడు. తనెంత దురహంకారంగా ప్రవరిస్తాడో, తనకున్న 'హిందూ వీర' ఇమేజ్ కొస్తయినా చెక్కు చెదిరేది కాదో స్వయంగా ప్రకటించుకున్నాడు. నిషు ఆజాద్ తండ్రిపై అతను ప్రాణాంతక దాడి చేశాడన్న విషయం స్పష్టమైపోయింది. ఆ టీనేజ్ అమ్మాయి ఒక దళిత సిజెపి కార్యకర్త. హిందుత్వ శక్తుల పనితీరు ఎంత దారుణంగా ఆమోదించలేనిదిగా వుంటుందో ఎండగట్టే విధంగా ఇన్‌స్టాగ్రామ్‌లో కథనాలను ఆమె పోస్ట్ చేస్తుంటుంది. ఆమె తండ్రిని తాను 60 కత్తి పోట్లు పొడిచి తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితికి కారకుడైనానని స్వతంత్ర భరద్వాజ్ కెమెరా ముందే స్వయంగా చెప్పుకున్నాడు. ఆ తర్వాత తనదైన ధోరణిలో అడ్డగోలుగా మాట్లాడుతూ, తనపై 'హత్యాయత్నం' బిఎన్ఎస్ సెక్షన్ 307 కేసు పెట్టి ఉండాల్సిందన్నాడు. అయితే తనను కనీసం అదుపులోకి తీసుకోవడం కూడా జరగలేదంటూ విరగబాటుగా వికటాట్టహాసం చేశాడు. అపఖ్యాతి పాలైన బిజెపి మంత్రి కపిల్ మిశ్రా ఆశీస్సుల వల్ల, ఢిల్లీ బిజెపిలో బడా నేతలతో ఉన్న పరిచయాల వల్ల తన జోలికే రాలేదని స్వతంత్ర భరద్వాజ్ మరీ మరీ గొప్పలు చెప్పుకున్నాడు. ఏమాత్రం జంకూ గొంకు లేకుండా అతనన్నీ చెప్పేశాడు. 'ముస్లిం ముక్త్ భారత్' సృష్టించడమే తన లక్ష్యమని విశదపర్చాడు. అతని నేరపూరిత ప్రతీకారకాండకు దళితులు కూడా అతీతులు కారని చెప్పడానికి ఆధారాలున్నాయి. హిందుత్వనూ,

బిజెపి–ఆర్ఎస్ఎస్ కూటమిని వ్యతిరేకించే 'దిమాగీ నక్సల్స్' ఎవరైనా సరే వారిపై పడటానికి ఈ 'దిమాగీ హిందుత్వ ఫాసిస్టు' నమూనా తమకు ఎంతో ఇష్టమైన సాధనమనేది అమిత్ షా, నరేంద్ర మోడీలు కాదనలేని విషయం. అయితే, ఆ భావధార భారత రాజ్యాంగానికి, చట్టబద్ధ పాలనకు పూర్తిగా విరుద్ధమైనదనేది వేరే విషయం.

### అమిత్ షా – ఢిల్లీ పోలీసులు

అమిత్ షా ఆధ్వర్యంలో ఢిల్లీ పోలీసు వ్యవస్థ పూర్తి నేరపూరితంగా, రాజకీయ ఆయుధంగా మారిందనేది కళ్ల ముందు కనిపిస్తూనే వుంది. చెప్పిన పనులు చేయడానికి స్వతంత్ర భరద్వాజ్‌కూ, ఆ బాపతు ఇతరులకూ ఢిల్లీ పోలీసుల బూట్లు, లాఠీలు సమకూర్చబడ్డాయి. జంతర్ మంతర్ నిరసన సమయంలో జరిగిందీ అదే. ఈ విధమైన పరిణామాలు




జరిగాయనేదానికి మరో మీడియా కథనం కూడా బలం చేకూరుస్తోంది. జైలులో ఉండాల్సిన సుమారు 300–350 మంది కరుడుగట్టిన నేరస్తులు జులై 20న ఢిల్లీ పోలీసుల నిఘా కెమెరాల్లో చిక్కుకున్నారు! పోలీసులు వారిని తాత్కాలికంగా విడుదల చేసి, నిరసనకారులపైకి ఉసిగొల్పకపోతే ఇది సాధ్యమయ్యేది కాదు.

### నైతిక బోధల నిజ రూపం

ఈ దుర్మార్గమైన పరిణామాలు ఒక జిగ్‌సా పజిల్ లో

ముక్కలను ఒక దానితో ఒకటి అతికించేట్లుగా ఉన్నాయి. వ్యక్తిగతంగా రికార్డు చేసినవారికీ యూట్యూబర్లకూ ఇదంతా పూర్తిగా అర్థం కాలేదు. కానీ జరిగిందే అది. ఏదైనా ప్రతిపక్షాన్ని, న్యాయమైన నిరసనను పీకనులమడానికిగాను హోంమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో యూనిఫాంలో ఢిల్లీ పోలీసులు సర్వసన్నద్ధం చేయుబడ్డారన్నమాట. ఇది కేవలం రాజ్యాంగ ప్రక్రియనూ యంత్రాంగం, చట్టబద్ధపాలన ఘోర దిగజారుడుకు సంకేతమవుతున్నాయి. దాంతోపాటే హిందూత్వమే ఎంతగా దిగజారిందో చెబుతున్నాయి. ఆర్ఎస్ఎస్ ఇతర హిందూత్వ శక్తులు తరచూ గొప్పగా చూపించే నైతిక ఔన్నత్యాల అసలు రూపం కూడా అంతే బూటకమైంది. మహా దృఢశాలి అమిత్ షా అద్దంలో తనను తాను చూసుకోవడం ఇష్టపడటం లేదు మరి!

# వినాయక చవితి పండుగ సందర్భంగా ఐటీడీఏ గిరిజన దర్బార్ రద్దు ఐటిడిఏ పిఓ బి.రాహుల్



భద్రాచలం సెప్టెంబర్ 12 నిర్భయ వార్త ప్రతినిధి. తేదీ 14 సెప్టెంబర్ 26 సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో జరిగే గిరిజన దర్బార్ కార్యక్రమం వినాయక చవితి పండుగ సెలవు ఉన్నందున రద్దు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి పండుగ సెలవు ఉన్నందున ఐటీడీఏ యూనిట్ అధికారులు అందుబాటులో ఉండని కారణంగా గిరిజన దర్బార్ కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని, ఆదివాసి గిరిజనులు ఎవరు దరఖాస్తులు సమర్పించడానికి ఐటీడీఏ కార్యాలయంకు రాకూడదని ఆయన అన్నారు.

# మార్క్సిస్టు యోధుడు సీతారాం ఏచూరి



కారేపల్లి సెప్టెంబర్ 12 నిర్భయవార్త రిపోర్టర్. భారతదేశంలో నిర్దిష్ట పరిస్థితులకు నిర్దిష్టంగా మార్క్సిజాన్ని అన్వయించి అనేక ప్రజా ఉద్యమాలకు రూపకల్పన చేసిన నిజమైన విప్లవకారుడు సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సీతారాం ఏచూరి 2వ వర్ధంతి కార్యక్రమం కారేపల్లి, మాణిక్యారం గ్రామాలలో జరగగా సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం మొదలుకొని జ్రూవీ అఖిల భారత కార్యదర్శిగా ఎన్నిక అయ్యే అంతవరకు ఆయన సుదీర్ఘ ప్రస్థానం సాగిందని నిత్య అధ్యయనశీలి నిరంతరం పేదల కోసం ఈ దేశంలో కార్మిక వర్గ రాజ్యం కోసం కృషిచేల్పిన ఏచూరి జీవితం ధన్యమని పేర్కొన్నారు. నాటి విద్యార్థుల సమస్యలపై పోరాడటమే కాక ప్రస్తుత పరిస్థితుల్లో జెన్ జీ ఉద్యమాల విద్యార్థి యువత వరకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగాన్ని మార్చాలని మొత్తం స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థలని నిర్వీర్యం చేస్తూ సమస్త వర్గాల ప్రజల చట్టాలను హక్కులను కాలరాస్తూ కార్పొరేట్లకే ప్రజా సంపదను అప్పనంగా దోచిపెడుతూ పేదలను మరింత పేదలుగా అమెరికన్ సామ్రాజ్యవాదానికి దేశాన్ని సాగిలపడే విధంగా వ్యవహరిస్తున్న పాలకులు ఉండి ప్రధాని హోంమంత్రి ప్రజలకు సమాధానం చెప్పలేక పార్లమెంట్ కు హాజరు కాకుండా మీడియాకు ముఖం చాటేస్తు ప్రజా తీర్పును రాజ్యాంగాన్ని చట్టాలను అపహాస్యం చేస్తున్న నేటి పరిస్థితుల్లో సీతారామ ఏచూరి లేకపోవడం భారతదేశ ప్రజానీకానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. జీడీపి 7.8 అభివృద్ధి పేరుతో ప్రధాని ఉదరగొడుతు ప్రజలను నమ్మిస్తూ కార్పోరేట్లకు ప్రజా సంపదను అప్పనంగా దోచిపెడుతూ ఉన్న ప్రస్తుత మతోన్మాద నిరంకుశ పాసిస్టు లక్షణాలున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజా చైతన్యంతో ప్రజలను చైతన్య పరిచే ఉధృతమైన పోరాటాలు చేయడమే సీతారాం ఏచూరి కి ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన పిలుపునిచ్చారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు తలారి దేవ ప్రకాష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు, సీనియర్ నాయకులు మక్కా సీతారాములు, కరపడి సీతారామయ్య, కరపటి లక్ష్మయ్య, ప్రజానాట్యమండలి నాయకులు కరకపల్లి రాయమల్లు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆధర్ల వినయ్ కుమార్, పాయం వరలక్ష్మి, సిఐటియు నాయకులు ఆరెల్లి శ్రీరాములు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సంపత్, సైదులు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# వర్షం తో చెరువులు తలపిస్తున్న పాఠశాల, అంగన్వాడీ కేంద్రం



కారేపల్లి సెప్టెంబర్ 12 నిర్భయవార్త రిపోర్టర్. వర్షం పడిందంటే చాలు.. పాఠశాల,అంగన్వాడీ కేంద్రం పరిసరాలు వర్షపు నీటితో నిండిపోయి చిన్న చెరువును తలపిస్తున్నాయి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కారేపల్లి బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రం వద్ద ఈ పరిస్థితి నెలకొంది.అంగన్వాడీ కేంద్రానికి ప్రతిరోజూ 15 మంది చిన్నారులు,నలుగురు గర్భిణీ స్త్రీలు వస్తుంటారు.అలాగే ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు 18 మంది విద్యార్థులు చదువుతుండగా,ఇద్దరు ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారు.అయితేవర్షం కురిసిన ప్రతిసారీ పాఠశాల,అంగన్వాడీ కేంద్రం చుట్టూ నీరు నిలిచిపోవడంతో విద్యార్థులు,ఉపాధ్యాయులు బయటకు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా చిన్నారులు వర్షపు నీటిలో నుంచి బయటకు రావడం,కనీస అవసరాల కోసం వెళ్లడం కూడా కష్టంగా మారుతోందని అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రఘుపతి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాళ్లు విజయలక్ష్మి,అనూష తెలిపారు.పాఠశాల,అంగన్వాడీ కేంద్రం వద్ద నీరు నిలవకుండా అధికారులు వెంటనే పరిశీలించాలని వారు కోరుతున్నారు.లోతట్టు ప్రాంతాన్ని మట్టితో నింపి,వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు చేపట్టి విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని అధికారులను వేడుకుంటున్నారు.

# పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ







మేడ్చల్ మల్కాజ్గిరి నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ), ప్రాంతీయ కార్యాలయం మేడ్చల్ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు.ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ బి. రాజేందర్ ఆధ్వర్యంలో జీడిమెట్ల ఇండస్ట్రీస్ అసోసియేషన్ (జెఐఏ) భవనం, బాలానగర్‌లోని బీబీఆర్ ఆసుపత్రి సమీపం, కూకట్‌పల్లి మెట్రో స్టేషన్, సుభాష్‌నగర్‌లోని బోధి సత్వ స్కూల్, కొంపల్లి, ఆనంద్‌బాగ్, రాంపల్లి, నాగారం ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాలు, కృత్రిమ రంగుల వినియోగంతో నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. అందువల్ల సహజ మట్టితో తయారు చేసిన పర్యావరణహిత గణపతి విగ్రహాలను వినియోగించాలని ప్రజలకు సూచించారు. మట్టి గణపతి విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోవడంతో పాటు పర్యావరణానికి ఎలాంటి హాని కలిగించవని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ, పర్యావరణహిత పద్ధతుల్లో వినాయక చవితి వేడుకలను నిర్వహించాలని కోరారు. ప్రజలకు మట్టి గణపతి విగ్రహాల వినియోగంపై అవగాహన కల్పించడంతో పాటు ఉచితంగా విగ్రహాలను పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కల్పించారు.

# చదువుకొని ప్రయోజకులు కావాలి

**భద్రాచలం వాసి కొసరాజు రామ్మోహన్.**

**వనవాసీ విద్యార్థులకు వితరణల అందజేత.**





చర్ల, సెప్టెంబర్ 12 నిర్భయ వార్త ప్రతినిధి. విద్యార్దులు చదువుకొని ప్రయోజకులు కావాలని ఇందుకు గాను ఇప్పటి నుండే ఖచ్చితమైన ప్రణాళిక రూపొందించుకోవాలని భద్రాచలం పట్టణానికి చెందిన కొసరాజు రామ్మోహన్ అన్నారు. తన మనవడు, కొసరాజు గోపికృష్ణ – శైలజ దంపతుల కుమారుడు సాయి గగన్ జన్మదినం సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం, శబరి బాలికా నిలయ విద్యార్దులకు స్టీల్ బోజన ప్లేట్స్, పండ్లు, పెన్నులు, బిస్కట్స్ ను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వనవాసీ కొమరం భీం విద్యార్ది నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అద్యక్షతన జరిగిన సమావేశంలో రామ్మోహన్ విద్యార్దులను ఉద్దేసించి మాట్లాడాను. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తాము ఏమి కావాలో చిన్ననాటి నుండే లక్ష్యాన్ని నిర్దేసించుకొని ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించవచ్చని అన్నారు. ఇక్కడి విద్యార్దుల క్రమశిక్షణ తమను ఎంతగానో ఆకట్టుకుందని అందుకే మనవడి జన్మదినం సందర్భంగా వితరణ అందచేసినట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ చదువులపై శ్రద్ద పెట్టి సంస్దతో పాటు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నిలయం కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ వనవాసీ విద్యార్దులకు దాతలు అందచేస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్దులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగపరుచుకొని దాతల నమ్మకాన్ని వమ్ముచేయకుండా చదువుపై దృష్టిసారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని అన్నారు. విద్యతోనే వినయం విదేయత వస్తుందని, కుటుంబంలో ఒక్కరు చదువుకొని జీవితంలో స్దిరపడితే ఆకుటుంభం మొత్తం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అందుకే తాను విద్యపై దృష్టిసారించి పేద విద్యార్థులకు సహకారమందించడంతో పాటు వారిని ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. వనవాసీ సంస్ద ఏ ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం పొందదని, కేవలం దాతల ద్వారానే నడుస్తుందన్నారు. గిరిజనుల సంక్షేమం, విద్యార్థుల అభ్యున్నతి కొరకు పాటుపడే సంస్దకు దాతలు తమవంతు సహకారమందించి విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో రామ్మోహన్ సతీమణి రమాదేవి, నిలయ కమిటీ ఉపాద్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ లు వరలక్ష్మి, సంతోష్ పాల్గొన్నారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని చర్లలోని వనవాసీ శబరి బాలికా విద్యార్ది నిలయ బాలికలకు వస్త్ర వ్యాపారి గుండెల రమేష్ – రత్నకుమారి

దంపతులు దుస్తులను పంపిణీ చేసారు. శనివారం కొమరం భీం విద్యాలయంలో కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత మాట్లాడారు. తెలంగాణా రాష్ట్రంలో వనవాసీ తరపున మొట్టమొదటి బాలికా విద్యార్థి నిలయం చర్లలో ప్రారంభించామని తెలియచేసారు. గిరిజన విద్యార్దుల సంక్షేమం, అభివృద్ధికి వనవాసీ అనేక సేవ కార్యక్రమాలను చేస్తోందన్నారు. ఇందులో బాగంగానే బాలికల కొరకు వసతి గృహం ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. విద్యార్దినిలు ఇటువంటి అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రమేష్ దంపతులతో పాటు గోగికార్ రాంలక్ష్మణ్, వరలక్ష్మి, సంతోష్ పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఉత్తమ వైద్య సేవలు అందించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




ఖమ్మం, సెప్టెంబరు 12 నిర్భయవార్త రిపోర్టర్. ప్రభుత్ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన, వైద్య సేవలు అందేలా అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం మధిర పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు, ఓపీ సేవలు, ల్యాబ్ పరీక్షలు, ఔషధాల లభ్యత, వార్డుల నిర్వహణ, రోగుల నమోదు విధానం, పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులు, బంధువులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన, ఉచిత వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై పూర్తి విశ్వాసంతో సేవలు పొందేలా వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.రోగులకి సకల సౌకర్యాలు ఉండాలని మధిర హాస్పిటల్లో అన్ని వైద్య సేవలు దొరుకుతాయనే విశ్వాసాన్ని నమ్మకాన్ని మధిర ప్రజలకే కాకుండా చుట్టుపక్కల నియోజకవర్గం ప్రజలకి కల్గించాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలు, ఇతర మౌలిక వసతులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర మెడిసిన్ తో పాటు సాధారణంగా వినియోగించే అన్ని రకాల ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా పటిష్టమైన నిల్వల నిర్వహణ చేపట్టాలని సూచించారు. మందుల కొరత కారణంగా ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన స్టాక్‌ను నిర్వహించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అన్ని రకాల నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు. ఆ లక్ష్య సాధనలో ప్రతి వైద్యుడు, ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వాతావరణం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు, దోమల ద్వారా వ్యాపించే జ్వరాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల్లో పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు నీరు నిల్వ ఉ ండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు మధిర మండలం కేంద్రంలో నూతనంగా మూడు కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కాలేజ్, నాలుగు కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అదనపు భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మాణ పనులు, అలాగే ఐటిఐ భవనం, ఏటీసీ సెంటర్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని, సమస్యలుంటే పై అధికారుల దృష్టికి తేవాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో పూర్తి సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, విద్యశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# కౌకూర్‌లో ప్రజా విజయం.. ఎక్సైజ్ స్టేషన్ కేటాయింపు రద్దు

## మైనంపల్లి హనుమంత్ రావు చొరవతో కేటాయింపు రద్దు



కౌకూర్ నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: కౌకూర్ మోడల్ మార్కెట్ భవనానికి ఎక్సైజ్ శాఖ స్టేషన్ కేటాయింపును రద్దు చేస్తూ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్--01 డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జారీ చేసిన లేఖ నం.193/ఐజ/ఖజ/వీవీజ/2026, తేదీ 07.09.2026 కాపీని మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావుకు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కౌకూర్ ప్రజల పక్షాన నిలిచి ఎక్సైజ్ శాఖ మంత్రి, మల్కాజిగిరి జోన్ జోనల్ కమిషనర్, కీసర డిప్యూటీ కమిషనర్, ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరింటెండెంట్‌లతో మాట్లాడి ప్రజా ఆస్తిని ప్రజా అవసరాలకే వినియోగించాలని కోరినట్లు తెలిపారు. ఆయన నిరంతర కృషితోనే కేటాయింపు రద్దు సాధ్యమైందన్నారు.



OFFICE OF THE DEPUTY COMMISSIONER,KEESARA CIRCLE -01
MALKAJGIRI MUNICIPAL CORPORATION

From
The Deputy Commissioner,
Keesara Circle,
Malkajgiri Municipal Corporation.

To
The District Prohibition & Excise Officer,
Malkajgiri District,
Telangana.

Lr.No. 193 /DC/KC/MMC/2026 , Dated:07.09. 2026

Sir,

Sub: Malkajgiri Municipal Corporation – Keesara Circle – Kowkoor Model Market Building – Allotment of premises to Prohibition & Excise Department – Cancellation of allotment and vacation of premises for utilization for municipal/public services – Request for vacation and handing over of vacant possession – Reg.

Ref: 1.E-Office File No. 401783, dated 24.04.2026.
2.Representation of Kowkoor Residents, dated 01.09.2026.
3. E-Office File No. 413292, dated 05.09.2026, approved by the Zonal Commissioner, Malkajgiri Zone.

I invite attention to the references cited.

It is submitted that the Kowkoor Model Market Building, presently allotted to the Prohibition & Excise Department, is required for utilization for essential municipal and public-service activities, including the Palle Dawakhana (Basthi Dawakhana), MMC Ward Office and other municipal activities, in view of the increasing public requirements in the locality.

The matter has been considered by the competent authority and the Zonal Commissioner, Malkajgiri Zone, has accorded approval vide E-Office File No. 413292, dated 05.09.2026, for cancellation of the existing allotment in favour of the Prohibition & Excise Department and vacation of the premises.

Accordingly, the existing allotment of the Kowkoor Model Market Building in favour of the Prohibition & Excise Department is hereby cancelled.You are therefore directed to vacate the said premises within 3 (three) days from the date of receipt of this letter and hand over the vacant possession of the building along with all keys to the undersigned, Deputy Commissioner, Keesara Circle, Malkajgiri Municipal Corporation.

The premises will thereafter be utilized for the Palle Dawakhana (Basthi Dawakhana), MMC Ward Office and other essential municipal/public-service activities, in the larger public interest.

The matter may be treated as MOST URGENT and necessary action may be taken accordingly.

Yours faithfully,


DEPUTY COMMISSIONER
KEESARA CIRCLE-01
Malkajgiri Zone, MMC

Copy to:
The Zonal Commissioner, Malkajgiri Zone, MMC for favour of kind information.

తాజా ఉత్తర్వుల ప్రకారం భవనం పల్లె దవాఖాన (బస్తీ దవాఖాన), ఏఎంసీ వార్డు కార్యాలయం, ఇతర మున్సిపల్, ప్రజా సేవలకు వినియోగించుకునే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. ఇది కౌకూర్ ప్రజల విజయమని తెలిపారు. ప్రజా సమస్యను వెలుగులోకి తెచ్చిన ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులకు, ఉద్యమానికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గదర్శకత్వం కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గోమరం అంజిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రెసిడెన్షియల్ కళాశాలకు ఐటీసీ సహకారంతో మెటీరియల్ అందజేత సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట






భద్రాచలం సెప్టెంబర్ 12 నిర్భయ వార్త ప్రతినిధి. భద్రాచలంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాల (బాలికల)ను ఆకస్మికంగా స్థానిక చేసిన సమయంలో కళాశాలకు సంబంధించిన సమస్యలను కళాశాల సిబ్బంది తన దృష్టికి తీసుకురావడం జరిగిందని సబ్ కలెక్టర్ శ్రీ మృణాల్ శ్రేష్ట అన్నారు. శనివారం ఆయన బీసీ వెల్ఫేర్ కళాశాలలో విద్యార్థులకు విద్యా వాతావరణాన్ని, సౌకర్యాలను మరింత మెరుగుపరచడానికి సబ్-డివిజనల్ పరిపాలన విభాగం ఐటీసీ (×ుజ)తో భాగస్వామ్యం చేసుకొని విద్యకు సంబంధించిన వారికి కావలసిన మెటీరియల్ ఐటీసీ తన సీఎస్ఆర్ (జూ=) కింద డెస్క్‌టాప్‌లు, కంప్యూటర్ ల్యాబ్ ఫర్నిచర్, అదనపు డెస్క్‌లు బెంచీలను అందించామని అన్నారు. మెటీరియల్ తో పాటు కాంపిటేటివ్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు వాటికి సంబంధించిన ఐఐటీ-జేఈఈ (××ు-జీజుజు) ఢ నీట్ (చీజుజు) ప్రిపరేషన్ వనరులను కూడా విద్యార్థులకు అందించడం జరిగిందని అన్నారు. కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకొని, ఐఐటీ-జేఈఈ ఢ నీట్ పరీక్షలలో జాతీయ స్థాయి విజయాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని అధ్యాపకులను, విద్యార్థులను ఆయన ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో ఐటీసీ జిఎం చంగల్ రావు అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా

## బండి రమేష్ చొరవతో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





కూకట్‌పల్లి నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సాయం అందింది. వైద్య ఖర్చుల కోసం సహాయం కోరుతూ కూకట్‌పల్లి హేమదుర్గ భవన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆశ్రయించిన వారి విజ్ఞప్తిని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ఆర్థిక సహాయం మంజూరయ్యేలా బండి రమేష్ చొరవ చూపారు. ముఖ్యమంత్రి సహకారంతో, ఆయన కృషి ఫలితంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. శనివారం హేమదుర్గ భవన్‌లోని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తమ సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన బండి రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూత అందించడం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, నాగార్జున, శివ చౌదరి, నలినీకాంత్, వరుణ్, జహంగీర్, సజ్జన్, సంధ్య, జోజమ్మ, కల్పన, రజిని, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై వేధింపులకు అడ్డుకట్ట వేయాలి

**విద్యాసంస్థలు, ఆలయాల సమీపంలోని మద్యం దుకాణాలను తొలగించాలి: మహిళా రక్షణ సంఘం.**



చర్ల, సెప్టెంబర్ 12 నిర్భయ వార్త ప్రతినిధి. టచర్ల మండల కేంద్రంలోని శ్రీ స్వప్న వారాహి అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో మహిళా రక్షణ సంఘం చర్ల మండల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భద్రాచలం మహిళా రక్షణ సంఘం డివిజన్ అధ్యక్షురాలు సిహెచ్. సుజాత పాల్గొని మహిళల భద్రతకు సంబంధించిన పలు అంశాలపై మాట్లాడారు. చర్ల మండలంలోని మహిళలు, బాలికల భద్రతకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. మహిళలపై జరుగుతున్న వేధింపులు, అసభ్య ప్రవర్తన, గృహహింస వంటి ఘటనలను అరికట్టడంతో పాటు, బాధిత మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేసే విధంగా వారికి అవసరమైన సహాయాన్ని అందించాలని అన్నారు. ముఖ్యంగా ఆలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థలు ఉన్న ప్రాంతాల్లో మద్యం దుకాణాలు ఉండటం వల్ల మహిళలు, బాలికలు, విద్యార్థులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, అలాంటి ప్రాంతాల్లోని మద్యం దుకాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఆలయాలకు వచ్చే భక్తులు, విద్యాసంస్థలకు వెళ్లే విద్యార్థులు ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణంలో రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చర్ల మండలంలోని ప్రధాన కూడళ్లు, బస్టాండ్, మార్కెట్ ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాల్లో రాత్రి వేళల్లో పోలీస్ గస్తీని పెంచాలని, అవసరమైన చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళలు, బాలికలకు తమ హక్కులు, చట్టపరమైన రక్షణపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. మహిళల భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను ముందుగానే గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవాలని, ఆలయాలు,విద్యాసంస్థల పరిసరాలను మద్యం దుకాణాలకు దూరంగా ఉంచాలని మహిళా రక్షణ సంఘం డిమాండ్ చేసింది.

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడగడం నేరమా...




చర్ల సెప్టెంబర్ 12 నిర్భయ వార్త ప్రతినిధి. కాంగ్రెసు ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజల కోసం పోరాటాలు చేస్తే అరెస్టులు సస్పెండ్సులు కుల రాజకీయాలు చేసి ప్రజలను పక్క దారి పట్టిస్తున్నారు అని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ ఐనవోలు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెసు ప్రభుత్వం 6 గ్యారంటీలు 420 హామీలు 100 రోజుల్లో నెరవేర్చుతాముఅని చెప్పి 1000 రోజులు అయిన అమలు చేయడం లేదు వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం నల్ల చొక్కాలతో నిరసన తెలుపుతూ అసెంబ్లీకి వెళ్ళుతున్నా ఎమ్మెల్యేలను ఎంఎల్సిలను అసెంబ్లీలోకి శాసన సభ సభ్యులను వెళ్ళనీయకుండా అడ్డుకొని పోలీసులతో కొట్టించడం మహిళలని చూడ కుండా చీరలు లాగడం ప్రజాస్వామ్యాని తుంగలో తొక్కి వీటి అన్నీటిని పక్క దారి పట్టించుటకు కుల రాజకీయాలు చేయడం తెలంగాణ రాష్ట్రం సాధించి దళితుల కోసం దళిత బంధు 10 లక్షలు ఇచ్చిన కెసిఆర్ మీదకి దళితులను పంపించడం ఎంతటి అన్యాయం కొంత మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కెసిఆర్ చావును కోరుకోవడం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఎటుపోతుంది గిరిజనుల కోసం 4 లక్షల 50 వేల ఎకరాల పోడు భూములకు లక్ష 50 వేల గిరిజనులకు పోడు భూములకు పట్టాలు మంజూరు చేశారు కెసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం 3 సంవత్సరాల అయిన గిరిజనులకు చేసింది ఏమి లేదు బీసీలకు లక్ష రూపాయలు బీసీ బంధు యాదవులకు జాలర్లకు రజకులకు పద్మశాలీలకు రాష్ట్రంలో కులాల వారిగా కూడా జీవనోపాధి కలిపించాడు కెసిఆర్ జూన్ 2 న ఇందిరమ్మ ఇళ్లు లక్ష 50 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు గతంలో ఇచ్చిన ఇళ్లకు ఇంత వరకు లాస్ట్ ఫేమెంట్ లక్ష 60 వేలు లేవు ఆగష్టు 15 న వికలాంగులకు వితంతువులకు ఒంటరి మహిళలకు ఫెన్సన్లు ఎటు పోయాయి 60 సంవత్సరాలు నిండిన ముసలి వాళ్లు పెన్షన్లు వస్తాయని ఎదురు చూస్తున్నారు వారి ఆశ అందని ద్రాక్ష పండ్లులా ఉంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు ఉద్యోగులకు పిఆర్సీ లేదు డిఏ లు లేవు మహిళలకు తులం బంగారం లేదు 500 లకు గ్యాస్ లేదు ప్రతీ మహిళకు 2500 రూ లేవు రైతు కూలీలకు 12 వేలు ప్రతీ ఆటోడ్రైవలకు 12 వేలు లేవు కెటిఆర్ కిట్టు రైతు భీమా కళ్యాణ్ లక్ష్మి షాదిముబారాక్ పథకాలు అపేసారు ప్రజల గురించి కాని రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచన చేయకుండా స్వంత పార్టీ గొడవలతో కాలక్షేపం చేస్తున్నారు ప్రజల సమస్యల పై బిఆర్ఎస్ పార్టీ 7 రోజుల పోరాటం ప్రజల్లో చైతన్యం వచ్చింది బిఆర్ఎస్ పార్టీ ప్రజల తరుపున హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామనీ నిరంతరం ప్రజల కోసం పోరాటాలు చేస్తామని అన్నారు.

# రైతాంగ మహోన్నత నాయకుడు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి

**చేగుంట** నిర్భయవార్త ప్రతినిధి : చేగుంట :రైతాంగ హక్కుల కోసం, అన్నదాతల సంక్షేమం కోసం తన జీవితాన్నే ధారపోసిన మహోన్నత కమ్యూనిస్టు నాయకుడు, ఆల్ ఇండియా కిసాన్ సభ ఉపాధ్యక్షులు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి గారి మరణం మొత్తం వ్యవసాయ రంగానికి, రైతు ఉద్యమానికి తీరని లోటని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి మూడ్ శోభన్ పేర్కొన్నారు. స్థానిక చేగుంట పట్టణంలోని ఇన్స్పెక్టర్ బంగ్లా (ఐబీ) లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మద్ది లక్ష్మీ నరసయ్య అధ్యక్షతన సారంపల్లి మల్లారెడ్డి గారి సంస్మరణ సభ జరిగింది. మల్లారెడ్డి గారి పోరాట పటిమను, రైతు రక్షణ కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. సభలో శోభన్ మాట్లాడుతూ, ఈ రోజు మన మధ్య కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి గారు భౌతికంగా లేరనే చేదు నిజం మన గుండెలను పిండివేస్తోంది. తెలంగాణ నేల కన్న వీరపుత్రుడు, వ్యవసాయ రంగాన్ని, రైతు సంక్షేమాన్ని తన శ్వాసగా మలుచుకున్న మహోన్నత నాయకుడు మల్లారెడ్డి గారు. వారి మరణం మన రైతు ఉద్యమానికి, కమ్యూనిస్టు పార్టీకి, మొత్తం వ్యవసాయ రంగానికి తీరని లోటు. ఏ రంగంలోనైనా ఉద్యమించడం వేరు, రైతాంగ హక్కుల కోసం త్యాగ నిరతితో తన జీవితాన్నే ధారపోయడం వేరు. సారంపల్లి మల్లారెడ్డి గారు ఆ రెండో కోవకు చెందిన అరుదైన నాయకుడు. ఎండనక, వాననక అహోరాత్రులు రైతుల కష్టాలను తన కష్టాలుగా భావించారు. ఎక్కడ రైతుకు అన్యాయం జరిగినా, ఎక్కడ కౌలు రైతుకు హక్కులు కాలరాయబడినా, ఎక్కడ పంటకు మద్దతు ధర దక్కక అన్నదాత కన్నీరు పెట్టినా మొదటి గొంతుకగా నిలిచింది మన మల్లారెడ్డి గారే. ఆల్ ఇండియా కిసాన్ సభ నాయకుడిగా, తెలంగాణ రైతు సంఘం మార్గదర్శకుడిగా వారు చేసిన పోరాటాలు చరిత్ర పుటల్లో నిలిచిపోతాయి. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు కోసం,



సాగునీటి ప్రాజెక్టుల సమగ్ర కేటాయింపుల కోసం, విపత్తుల్లో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం కోసం ఆయన ధర్నాలు, ముట్టడులు మాత్రమే కాదు... సుదీర్ఘమైన అధ్యయనంతో కూడిన పోరాటాలు చేశారు. ప్రభుత్వ బడ్జెట్‌లో వ్యవసాయానికి తగిన నిధులు దక్కాలని, కౌలు రైతులకు చట్టబద్ధమైన గుర్తింపు రావాలని ఆయన నిరంతరం తపించేవారు.నాయకత్వం అంటే కేవలం వేదికలపై మాట్లాడటం కాదు, క్షేత్రస్థాయిలో రైతుతో కలిసి నడవడమేనని ఆయన నిరూపించారు. సామాన్య కార్యకర్త నుంచి అఖిల భారత స్థాయి నాయకుడిగా ఎదిగినా ఆయన జీవితంలో ఎన్నడూ నిరాడంబరతను, అమాయకత్వంతో కూడిన ఆత్మీయతను వదల్లేదు. చిరునవ్వుతో పలకరిస్తూనే, రైతు విరోధి విధానాలపై సింహంలా గర్జించే తత్వం ఆయనది. కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి గారికి మనం ఇచ్చే నిజమైన సంస్మరణ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే. ఆయన కోరుకున్నట్లుగా రైతాంగాన్ని ఒకతాటిపైకి తెచ్చి, వారి హక్కుల కోసం, మెరుగైన వ్యవసాయ విధానాల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయడమే మనం ఆయనకు అర్పించే ఘన నివాళి. ఆయన చూపిన ఉద్యమ బాటలో పయనిస్తామని, రైతాంగ ప్రయోజనాల కోసం తుది శ్వాస వరకు పోరాడుతామని ఈ సంస్మరణ సభ వేదికగా ప్రతిజ్ఞ చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మద్ది లక్ష్మీ నరసయ్య, సిఐటియూ జిల్లా అధ్యక్షులు బాలమణి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేష్ మాట్లాడారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అయిత దివాకర్, మహమ్మద్ రఫీ, బోయిని నర్సింహులు, జిల్లా సహాయ కార్యదర్శులు సీహెచ్ లచ్చ గౌడ్, భాస్కర్, భిక్యా నాయక్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**మండపాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరి..**
**డీజేలకు అనుమతి లేదు..రాత్రి 10 గంటల వరకే స్పీకర్ల వినియోగం. జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు.**






నిర్భయవార్త ప్రతినిధి : గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు సూచించారు. మండపాల వద్ద భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మెదక్ టౌన్, రూరల్ సర్కిల్ పరిధిలోని ఐదు పోలీస్‌స్టేషన్ల గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రతి గణేష్ మండపాన్ని పోలీస్ శాఖ వెబ్‌సైట్‌లో నమోదు చేసి అనుమతి పొందాలని తెలిపారు. విగ్రహం ఎత్తు, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం తదితర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. మండపాల వద్ద 24 గంటలూ కనీసం ముగ్గురు వాలంటీర్లు విధుల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. మండపాల వద్ద టపాకాయలు కాల్చరాదని స్పష్టం చేశారు. వృద్ధులు, చిన్నారులు, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలన్నారు. రాత్రి 10 గంటల తర్వాత స్పీకర్లు వినియోగించరాదని, డీజేలకు అనుమతి లేదని తేల్చిచెప్పారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఎస్పీ కోరారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా అవసరమైన ప్రాంతాల్లో పటిష్ఠ బందోబస్తు, నిరంతర పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు.నిబంధనలు ఉల్లంఘించి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు, మండపాల నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించి గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు.ఈ సమావేశంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు మహేష్, కృష్ణమూర్తి, సందీప్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# మనోహరాబాద్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా మేడ్చల్ రామస్వామి ఎన్నిక

**తూప్రాన్ మనోహరబాద్** నిర్భయవార్త ప్రతినిధి : **సెప్టెంబర్ 12:-** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల ఎస్సీ సెల్ చైర్మన్ గా మేడ్చల్ రామస్వామి అధికారికంగా ఎన్నికయ్యారు.రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే సత్యనారాయణ ఆదేశాల మేరకు అధికారికంగా ప్రకటించారు. వీరితోపాటు తూప్రాన్ టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా సర్గల వినీత్ కుమార్ ఎన్నికయ్యారు. మనోహరాబాద్ మండల కేంద్రంలోని మనోహ రెస్టారెంట్ వద్ద వీరి ఇరువురికి అధికారికంగా నియామాక పత్రాన్ని రాష్ట్ర నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి, రాష్ట్ర వైస్ చైర్మన్ కొమ్ము విజయ్,



జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ తాడేపు మహేందర్ ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మాకు ఇచ్చిన ఈ పదవిని సొంత లాభాపేక్ష కోసం కాకుండా పార్టీకి అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో మనోహరాబాద్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, తూప్రాన్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు గరిగే నరసింగారావు, అధికార ప్రతినిధి సత్యనారాయణ, నాయకులు చిట్టి మిల్ల అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల నరసింహ, టేక్మాల్ వెంకట్ రెడ్డి, నాగరాజు గౌడ్, మైనార్టీ అధ్యక్షులు జావేద్ పాషా, వెన్నెల్లి కృష్ణ, బక్క శ్రీనివాస్, వి. వెంకట్ రెడ్డి, ఎస్. కిట్టు, రేకల నయాందాస్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల పరిరక్షణకు ఐక్యంగా కదలాలి

**బుచ్చి మండలంలో హ్యూమన్ రైట్స్ ఎన్ఫోర్స్‌మెంట్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం**



బుచ్చిరెడ్డిపాళెం, నిర్భయవార్త ప్రతినిధి :ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సమావేశంలో వక్తలు పిలుపునిచ్చారు. హ్యూమన్ రైట్స్ ఎన్ఫోర్స్‌మెంట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా సర్వసభ్య సమావేశం బుచ్చి నగరంలోని స్థానిక అంబేద్కర్ భవన్ నందు శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు సూదులు వెంకటరమణయ్య అధ్యక్షత వహించగా ఈ సమావేశానికి కౌన్సిల్ జాతీయ చైర్మన్ ఈదురు పద్మాకర్ , స్టేట్ మెడికల్ ఆఫీసర్ దేవానందం,ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల హక్కుల పరిరక్షణతో పాటు హక్కుల ఉల్లంఘన జరిగితే చట్టపరమైన మార్గాల్లో స్పందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మానవ హక్కులపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు విస్తృతం చేయాలని సూచించారు. సమాజంలో అణగారిన వర్గాలు, బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, చట్టబద్ధమైన పరిష్కార మార్గాలను అన్వేషించడం కౌన్సిల్ ప్రధాన లక్ష్యాల్లో భాగమని సమావేశంలో చర్చించారు. హక్కుల పేరుతో వ్యక్తిగత ప్రయోజనాలకు రాజకీయ అధికారిక ప్రలోభాలకు తావులేకుండా, వాస్తవ సమస్యలపై బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన అవసరాన్ని పలువురు ప్రతినిధులు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ పాకాల వెంకట శ్రీనివాసరావు, పుల్లయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. మండల స్థాయిలో కౌన్సిల్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు మానవ హక్కులపై అవగాహన కల్పించేందుకు భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.

# రైతులకు అందుబాటులో లేని లైన్ మెన్ పట్టించుకోని అధికారి నిర్లక్ష్యం.



చందర్లపాడు (మశీ), వెలదికొత్తపాలెం గ్రామం , నిర్భయవార్త ప్రతినిధి :చందర్లపాడు మండలం వెలది కొత్త పాలెం గ్రామంలో విద్యుత్ శాఖకు చెందిన లైన్ మెన్ రైతులకు అందుబాటులో లేకుండా విధులు సక్రమంగా నిర్వహించలేకపోవడం వలన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెలది కొత్త పాలెం విద్యుత్ శాఖ లైన్ మెన్ డబ్బులు లేకపోతే ఫీజులు వేయని పరిస్థితి....డబ్బులు ఫోన్ పే చేసినా పనిచేయని పరిస్థితి రైతుల పంటల పైర్లు కరెంట్ లేక ఎండుతున్న పరిస్థితి...రైతుల వద్ద నుండి ఫోన్ పే చేపించుకున్న ఆధారాలతో సహా రుజువు చేస్తాం అంటున్న గ్రామ రైతులు... రైతుల పిర్యాదు తో చందర్లపాడు మండల విద్యుత్ శాఖ ఏఈ లైన్ మెన్ కి మెమో ఇచ్చి డిఈ కి లైన్ మెన్ పై సక్రమంగా విధులు నిర్వహించడం లేదని లెటర్ పెట్టిన మారని లైన్ మెన్ తీరు ఇప్పటికీ ఏవిధమైన చర్యలు లైన్ మెన్ పై తీసుకోని డిఈ. అసలే వర్షాలు లేక రైతులు వేసిన పైర్లు నీటికొరత ఏర్పడి పైర్లు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది...ఈ సమయంలో రైతులు బోర్లు,బావులనుండి పంటపొలాలకు నీటి తడులు వేసుకొనే క్రమంలో విద్యుత్ కోతలు. విద్యుత్ ఉన్న సమయంలో నీటి తడులు వేసుకొనదామనుకొంటే కరెంట్ ట్రాన్స్ఫార్మర్ లలో ఫీజులు పోవుట జరుగుతుంది.. ఆ సమయంలో లైన్ మెన్ కి రైతులు ఫోన్ చేస్తే లైన్ మెన్ ఫోన్లు ఎత్తడు...పై అధికారులకు గ్రామంలో రైతులు పిర్యాదు చేసినా ఫలితం శూన్యం....రైతుల మొర ఎవరికి చెప్పుకోవాలో తెలియని దిక్కు తోచని పరిస్థితిలో వెలది కొత్త పాలెం రైతులు ఈ రైతులను కనికరించండి మహా ప్రభువో అని డిఈ ని వేడుకున్నా మారని డిఈ తీరు.

ఇప్పటికైనా చందర్లపాడు మండలం వెలది కొత్త పాలెం గ్రామ లైన్ మెన్ ని విధుల నుండి తక్షణమే తప్పించి మరొక లైన్ మెన్ ని వేయాలని గ్రామంలో రైతులు వేడుకుంటున్నారు.

# ఆర్టీసీపై ప్రైవేటీకరణ పిడుగు.

**వి నాకిల్ కు ఆర్టీసీ అప్పగించొద్దు.**



పాడేరు,అల్లూరి జిల్లా, నిర్భయవార్త ప్రతినిధి :విద్యుత్ బస్సుల పేరుతో ఏపీఎస్ఆర్టీసీని ప్రైవేట్ సంస్థ అయిన వినాకిల్‌కు అప్పగించే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సీఐటీయూ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం పాడేరు ఆర్టీసీ డిపో వద్ద కార్మికులను కలిసి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఆర్టీసీని ప్రైవేటీకరించే ఉద్దేశంతో 2024లోనే పూణేకు చెందిన పినాకిల్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆ ప్రక్రియను వేగవంతం చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికే నాలుగు డిపోలను ఖాళీ చేయించారని, మరో ఎనిమిది డిపోలను ఖాళీ చేసేందుకు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. 750 విద్యుత్ బస్సులను ప్రైవేట్ సంస్థకు అప్పగించడంతో పాటు మరో 300 బస్సులకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక్కో విద్యుత్ బస్సుకు రూ.40 లక్షల సబ్సిడీ అందిస్తున్నప్పటికీ, కిలోమీటరుకు రూ.72.55 చెల్లించే విధంగా ఒప్పందం ఎలా ప్రయోజనకరంగా ఉంటుందని ప్రశ్నించారు. ప్రస్తుతం ఆర్టీసీకి కిలోమీటరుకు వస్తున్న ఆదాయం సుమారు రూ.40 మాత్రమేనని, మిగిలిన మొత్తాన్ని ఎవరు భరిస్తారని నిలదీశారు. ఇలాంటి ఒప్పందాలతో ఆర్టీసీని మరింత నష్టాల్లోకి నెట్టే ప్రమాదం ఉందన్నారు. స్త్రీ శక్తి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించాల్సిన రూ.1,680 కోట్లకు పైగా బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న 12 వేల పోస్టులను భర్తీ చేయడంతో పాటు మూసివేసిన డిపోలను పునఃప్రారంభించాలని కోరారు. గిరిజన, మారుమూల ప్రాంతాలకు బస్సు సర్వీసులను విస్తరించాలని, పాడేరు డిపోలో ప్రస్తుతం ఉన్న 45 బస్సులకు అదనంగా కొత్త బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో నూతన ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం అందించాలని ఉమామహేశ్వరరావు కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందర్రావు, సీఐటీయూ నాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.

# తాత మధు శాసనమండలి సభ్యత్వం రద్దు చెయ్యాలి.

ఏటూరునాగారం మండల, నిర్భయవార్త ప్రతినిధి :డా జాడి రామరాజు నేత ఏటూరునాగారం మండల కేంద్రం లో పత్రిక ప్రకటన ద్వారా బీజేపీ కిసాన్ మోర్చా ములుగు జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీపీ డా జాడి



రామరాజు నేత మాట్లాడుతూ ఎమ్మెల్సీ తాత మధు సభ్యత్వం రద్దు చెయ్యాలని అన్నారు అదేవిదంగా దళితుణ్ణి సీఎం చేస్తానన్న బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం కెసిఆర్ అగ్రవర్ణాల జాతికి చెందిన మాజీ బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధు తో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ను ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన తాత మధు ను ఎందుకు సస్పెండ్ చెయ్యడం లేదో చెప్పాలని అన్నారు అదేవిదంగా తెలంగాణ రాష్ట్రము లోనే దిష్టి బొమ్మలు దహనం చెయ్యడం లో ప్రథమ ప్రైజ్ కోసం ముందుండే లక్ష్మణ్ బాబు అసెంబ్లీ స్పీకర్ అమ్మను అవమానపరిచిన కెసిఆర్ తాత మధు దిష్టి బొమ్మలు ఎందుకు దాహనం చెయ్యలేదో చెప్పాలని అన్నారు అదేవిదంగా బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధు ను బి ఆర్ ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చెయ్యకుండా కెసిఆర్ ఫామ్ హౌస్ కాడ నినాదలు చేసిన దగ్గర పసుపు నీళ్లతో శుద్ధి చేసి దళిత జాతిని కించపరిచిన బి ఆర్ ఎస్ పార్టీ ని తెలంగాణ రాష్ట్రం లోనే భూ స్థాపితం చేసి దళిత బహుజన వర్గాల బలం ఏమిటీ చూపించాలని అన్నారు ఏటూరునాగారం మండలం లోని బి ఆర్ ఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు పాలేర్లు నాటి ఎమ్మెల్యే నెటి తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పాలేరులుగా పని చేస్తున్నా వాళ్ళే మొదటి బహుమతి కోసం పోటీ పడే లక్ష్మణ్ బాబు కెసిఆర్ తాత మధు దిష్టి బొమ్మ ఎందుకు తగలపెడతాలేడో చెప్పాలని అన్నారు అదేవిదంగా బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత జాతి బిడ్డ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటికి వచ్చినట్టు తిట్టడమే కాకుండా ఎస్ సి నాయకులు కెసిఆర్ ఫామ్ హౌస్ కాంగ్రెస్ దళిత నాయకులు వెళ్లి నినాదాలు చేసిన దగ్గర పసుపు నీళ్లతో శుద్ధి చేసి దళిత సమాజాన్ని కించపరిచిన కెసిఆర్ డిస్టిబొమ్మను దహనం చెయ్యడం లేదో లక్ష్మణ్ బాబు చెప్పాలని అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ ప్రభుత్వం కు చిత్తశుద్ధి ఉంటే తాత మధు పై అట్రాసిటీ కేసు పెడుతూ శాసనమండలి సభ్యత్వం రద్దు చెయ్యాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు.

# మున్నలూరు రహదారికి మహర్దశ!

**గ్రామీణ రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట.**
**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.**



కంచికచర్ల,నిర్భయవార్త ప్రతినిధి :ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామీణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చేపడుతున్న రహదారి అభివృద్ధి పనులు ప్రజల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి. గ్రామాల అభివృద్ధికి రహదారులే ప్రధాన ప్రాతిపదికగా భావిస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. కంచికచర్లమండలం మున్నలూరు గ్రామంలో CAD R&B Road to Munnaluru బీటీ రోడ్డు అభివృద్ధిపనులకు శనివారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. 1.350 కిలోమీటర్ల మేర చేపట్టనున్న ఈ రహదారి అభివృద్ధి పనులతో మున్నలూరు ప్రజల రాకపోకలకు మరింత సౌలభ్యం కలగనుంది. రహదారి సౌకర్యం మెరుగుపడటంతో విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు సహా అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. రహదారి ఉంటేనే గ్రామానికి అభివృద్ధి బాట గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే సౌమ్య పేర్కొన్నారు. రహదారులు మెరుగుపడితే ప్రజల రాకపోకలు సులభం కావడమే కాకుండా వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించడం, విద్యార్థులు విద్యాసంస్థలకు చేరుకోవడం, అత్యవసర వైద్య సేవలు అందుకోవడం మరింత సులభతరం అవుతుందని తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ రహదారులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నా మని కూటమి నేతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజా అవసరాలే ప్రాధాన్యం రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక వసతులను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నాయకులు తెలిపారు. నందిగామనియోజకవర్గంలోని గ్రామాలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, వాటి అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. మున్నలూరు బీటీ రోడ్డు అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు గ్రామం అభివృద్ధి దిశగా మరో అడుగు ముందుకు వేయనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, సంబంధిత అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లడ్డూ - కావాలా - భక్తా.




విజయవాడ, నిర్భయవార్త ప్రతినిధి :త్వరలో జరిగే కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం లడ్డూ ప్రసాదం యంత్రాలు ఏర్పాటు చేయబోతున్నారు అధికారుల కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు వివిధ సంస్థలతో సంప్రదించి యంత్రాలను ఖరారు చేశారు. రూ.100 విలువైన లడ్డూ పెట్టెలు 400 వరకు ఒక్కో యంత్రంలో పెట్టవచ్చు.

లడ్డూ కావాలంటే.

1) యంత్రంపై ఉండే టచ్ స్క్రీన్‌పై కావాల్సిన బాక్సుల సంఖ్యను నమోదు చేయాలి.
2) నగదు చెల్లించేందుకు యూపీఐ ఆప్షన్ ఎంచుకోవాలి
3) క్యూఆర్ కోడ్ వస్తుంది.
4) దానిని మొబైల్‌తో స్కాన్ చేసి డబ్బులు చెల్లించాలి.
5) అనంతరం యంత్రం కంపార్ట్‌లోకి వచ్చే ప్రసాదం బాక్సులు తీసుకోవాలి.

ఈ యంత్రాలను రైల్వేస్టేషన్, బస్టాండ్ పరిసరాలు, ఆలయంలోని క్యూలైన్ల సమీపంలో అందుబాటులో ఉంచనున్నారు.

# నిజాయితీకి నిదర్శనం.

**ప్రయాణికుల చరవాణి ని గుర్తించి అప్పగించిన హెడ్ కానిస్టేబుల్ శెట్టిపల్లి కొండయ్య.**



కనిగిరి, నిర్భయవార్త ప్రతినిధి :కనిగిరి డిపోకు చెందిన ఏపీ 27 జెడ్ 0214 పల్లె వెలుగు బస్సులో బోడవాడ నుండి సర్వీసు ముగించుకొని మెయిన్ గేటు వద్దకు రాగా బస్సును రాసి చెక్ చేయగా బస్సులో సీట్ల మధ్యలో పడి ఉన్న చరవాణి చూసి నిజాయితీగా తీసి పెట్టగా వెంటనే చర్వానికి కాల్ రాగా చరవాణి పోగొట్టుకున్న పెద్ద వెంకయ్య వేరే ఫోన్ నుండి ఫోన్ చేసి ఆ చరవాణి నాదే అనగా వివరాలు అడిగి తెలుసుకుని బస్సు డిపోకు వచ్చి ఆర్టీసీ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ తో అతని యొక్క టికెట్ వివరాలు తెలియపరచి అతను వృద్ధుడైన కారణంగా ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ ఆర్టీసీ బస్టాండ్ నుంచి పామూరు బస్టాండ్ కి వెళ్లి అతనికి చరవాణి అందించి అతని పరామర్శించి తిరిగి మరి బస్ స్టేషన్ కు రావడం జరిగింది. అందుకుగాను వృద్ధుడు సంతోషించి ఆర్టీసీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అన్న క్యాంటీన్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన మౌర్య రెడ్డి.

నిర్భయవార్త ప్రతినిధి :రాయచోటి పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను టీడీపీ యువ నాయకుడు మౌర్య రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ?5కే భోజనం అందిస్తున్న క్యాంటీన్ సేవలను పరిశీలించారు. ఆహారం నాణ్యత, రుచి, పరిశుభ్రతతో పాటు ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలను తనిఖీ చేశారు. భోజనం చేస్తున్న పేద ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న భోజనం నాణ్యతపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేదలపై భారం పడకుండా అన్న క్యాంటీన్ సేవలు కొనసాగుతున్నాయని తెలిపారు. పేదలకు నాణ్యమైన భోజనం అందేలా క్యాంటీన్ సేవలను నిరంతరం పర్యవేక్షిస్తామని మౌర్య రెడ్డి పేర్కొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వాల లక్ష్యం

## కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆరోగ్య రంగంలో మౌలిక వసతుల బలోపేతం





నిర్భయవార్త ప్రతినిధి,: ఎన్టీఆర్ జిల్లా విజయవాడ( పాత ప్రభుత్వ ఆసుపత్రి, అంబేద్కర్ కళావేదిక) పేద, సామాన్య ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను మరింత చేరువ చేయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. పీఎం-అభిమ్ (ౡవీ-ౣాదీ౦×వీ) పథకం ద్వారా దేశవ్యాప్తంగా ఆరోగ్య మౌలిక వసతులను బలోపేతం చేస్తూ ప్రజల ఆరోగ్య భద్రతకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందనితెలిపారు.విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నూతన క్రిటికల్ కేర్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమ, జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు,ఇతరప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బందితో కలిసి ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూౡవీ-ౣాదీ౦×వీ పథకం ప్రజల ఆరోగ్య భద్రతకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అత్యంత కీలకమైన కార్యక్రమం అని అన్నారు. ప్రతి జిల్లాలో ఆధునిక వైద్య మౌలిక వసతులను బలోపేతం చేయడం ద్వారా పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తోందన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఆరోగ్య రంగానికి అత్యంత ప్రాధాన్యత లభిస్తోందని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందిస్తున్న సహకారంతో ఆరోగ్య రంగంలో మౌలిక వసతులు మరింత బలోపేతంఅవుతున్నాయనితెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఎప్పటికప్పుడు వినూత్న ఆలోచనలతోఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న విజనరీ లీడర్ అని ఎంపీ చిన్ని కొనియాడారు.ఆంధ్రప్రదేశ్‌కు ఒక బ్రాండ్ అంబాసిడర్ ఎవరైనా ఉన్నారంటే అది ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు అని అన్నారు.ప్రజలకు ఉపయోగపడే అనేక వినూత్న కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని సభా వేదికగా అభినందిస్తున్నానని తెలిపారు.సంజీవని ప్రాజెక్ట్ ద్వారా ఆరోగ్య సంరక్షణను కేవలం చికిత్సకే పరిమితం చేయకుండా ముందస్తు గుర్తింపు, నివారణ, ప్రిడిక్షన్ దిశగా తీసుకెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీ చిన్ని తెలిపారు.ప్రతి వ్యక్తి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేయడం ద్వారా భవిష్యత్తులో మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మార్గం సుగమం అవుతుందని చెప్పారు. రాబోయే అనారోగ్య సమస్యలనుముందుగానే విశ్లేషించి, అవసరమైన సమయంలో సకాలంలో వైద్య చికిత్స అందించేలా సంజీవని కార్యక్రమం ఉపయోగపడుతుందని వివరించారు.ఆంధ్రప్రదేశ్‌లోని పేద, సామాన్య ప్రజలకు ఆరోగ్యంపై అవగాహనకల్పించడంతో పాటు మెరుగైన ఆరోగ్య సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ చిన్ని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో నేడు 22 ప్రాజెక్టులకు సుమారు రూ.249 కోట్ల నిధులుఅందుతున్నాయని ఎంపీ చిన్ని తెలిపారు. మొత్తంగా సుమారు 50 ప్రాజెక్టులకు రూ.500 కోట్ల మేర నిధులు అందించడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం 7.8 శాతం జీడీపీ వృద్ధిని నమోదు చేయడం దేశ ఆర్థిక బలానికి నిదర్శనమని పేర్కొన్నారు. వికసిత్ భారత్--2047 లక్ష్య సాధన దిశగా భారత్ వేగంగా ముందుకు సాగుతోందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర--2047 విజన్తో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీ చిన్ని అన్నారు.వికసిత్ భారత్--2047, స్వర్ణాంధ్ర--2047 లక్ష్యాలను సాకారం చేయాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం ఎంతో కీలకమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దేశం, ఆంధ్రప్రదేశ్ మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయనే నమ్మకం తనకుఉందన్నారు.విజయవాడ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎంపీ చిన్ని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విజయవాడను మరింత అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ దినదినాభివృద్ధి సాధిస్తూ దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని ఎంపీ కేశినేని చిన్ని ఆకాంక్షించారు.

# వాల్తేరు డిపో వద్ద ఏపీఎస్ఆర్టీసీ బస్సు పూర్తిగా దగ్ధం

విశాఖ, నిర్భయవార్త ప్రతినిధి :నెల్లూరు నుంచి ప్రయాణికులతో విశాఖకు చేరుకున్న ఆర్టీసీ బస్సు వాల్తేరు డిపో వెలుపల బస్సును నిలిపి ఉంచిన సమయంలో ప్రమాదం శనివారం తెల్లవారుజామున ఇంజిన్ భాగం నుంచి ఒక్కసారిగా మంటలు, దట్టమైన పొగలు నిమిషాల వ్యవధిలో బస్సు మొత్తం మంటలకు ఆహుతి ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో ప్రయాణికులు లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం స్థానికులు, సిబ్బంది వెంటనే పోలీసులకు, అగ్నిమాపక



శాఖకు సమాచారం ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకున్నారు ఘటనపై ఆర్టీసీ ఉన్నతాధికారులు, పోలీసులు పరిశీలన షార్ట్ సర్క్యూట్ లేదా సాంకేతిక లోపం కారణమా? అనే కోణంలో దర్యాప్తు. ఆర్టీసీ సాంకేతిక విభాగం అధికారులతో కలిసి పోలీసులు కారణాలను పరిశీలన ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు.

# వరుస సెలవులతో బ్యాంకులు బంద్..

## నగదు కోసం ప్రజల అవస్థలు.

నిర్భయవార్త ప్రతినిధి :బ్యాంకు ఉద్యోగుల సమ్మె,రెండో శనివారం, వినాయక చవితి, ఆదివారం సెలవులు..




పలుచోట్ల పనిచేయని ఏటీఎంలువరుసగా నాలుగు రోజులపాటు బ్యాంకులకు సెలవులు రావడంతో నగదు అవసరమైన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం సెకండ్ సాటర్డే కావడంతో బ్యాంకులకు సెలవు కాగా, ఆదివారం కూడా బ్యాంకులు పనిచేయకపోవడం, మధ్యలో వినాయక చవితి పండుగ రావడంతో నగదు లావాదేవీలకు అంతరాయం ఏర్పడింది. దీంతో అత్యవసరంగా నగదు అవసరమైన ప్రజలు ఏటీఎంలను ఆశ్రయిస్తున్నారు.పండుగ సందర్భంగా పూలు, పూజా సామగ్రి, వినాయక విగ్రహాలు, నిత్యావసర సరుకులు, ఇతర వస్తువుల కొనుగోళ్లకు ప్రజలకు నగదు అవసరం పెరిగింది. అయితే పట్టణంలోని కొన్ని ఏటీఎంలలో నగదు అందుబాటులో లేకపోవడంతో వినియోగదారులు ఒక ఏటీఎం నుంచి మరో ఏటీఎంకు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరికొన్ని చోట్ల ఏటీఎంలు పనిచేయకపోవడం, నగదు అయిపోవడంతో ప్రజలు నిరాశకు గురవుతున్నారు.సాధారణ రోజుల్లో డిజిటల్ చెల్లింపులు చేస్తున్నప్పటికీ చిన్న వ్యాపారాలు, పండుగ సందర్భంగా కొనుగోళ్లు చేసే కొందరు వినియోగదారులకు నగదు తప్పనిసరి అవుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే ప్రజలు నగదు కోసం ఏటీఎంలపై ఆధారపడుతున్నారు. బ్యాంకులు వరుస సెలవుల్లో ఉండటంతో ఏటీఎంలలో నగదు నింపే ప్రక్రియపై కూడా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఏటీఎంలలో ముందస్తుగా తగినంత నగదు నిల్వ చేయాలని, సెలవుల సమయంలో కూడా ఏటీఎంలు నిరంతరం పనిచేసేలా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పండుగ సమయంలో నగదు అవసరం ఎక్కువగా ఉండే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని బ్యాంకులు ముందుగానే ఏటీఎంలలో నగదు అందుబాటులో ఉంచితే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని వారు పేర్కొంటున్నారు.

# గురువాయూరప్పను దర్శించుకున్న పవన్ కళ్యాణ్.

నిర్భయవార్త ప్రతినిధి : వేకువజామున పవిత్ర నిర్మాల్య సేవ ౖతైలాభిషేకం, వాకచార్థు, శంఖాభిషేకం సేవల్లో పాల్గొన్న ఉప



ముఖ్యమంత్రివర్యులు కేరళం రాష్ట్రం, త్రిస్సూర్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గురువాయూర్ బాలకృష్ణుని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. గురువాయూర్ ఆలయంలో అత్యంత పవిత్ర సేవగా భావించే వేకువజాము నిర్మాల్య దర్శనంలో ఆయన పాల్గొన్నారు. ముందురోజు చేసిన అలంకరణతో స్వామిని చేసుకునే తొలి దర్శనాన్ని నిర్మాల్య సేవగా పిలుస్తారు. ఈ సేవ కోసం శనివారం ఉదయం వేకువజామున 3 గంటలకు పవన్ కళ్యాణ్ గురువాయూర్ ఆలయానికి చేరుకున్నారు. దాదాపు 30 నిమిషాలపాటు ఈ విశిష్ట సేవలో పాల్గొని తరించారు. అంతకు ముందు గురువాయూర్ చేరుకున్న పవన్ కళ్యాణ్ కి ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. దక్షిణ ముఖద్వారం నుంచి ఆలయం లోపలికి ప్రవేశించిన ఆయన, స్వామి నిర్మాల్య దర్శనం చేసుకున్నారు. గర్భాలయంలో మూలవిరాట్టుకి నిర్వహించే ప్రత్యేక కైంకర్యాలు అత్యంత భక్తిశ్రద్ధలతో తిలకించారు.

**ౖస్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పణ**

నిర్మాల్య దర్శనానంతరం సంప్రదాయం ప్రకారం నువ్వుల నూనెతో తైలాభిషేకం చేస్తారు. శంఖాభిషేకం, వాకచార్థు సేవలు నిర్వహిస్తారు. స్వామి వారికి ముందు రోజు అలంకరించిన గంధాన్ని తొలగించి అభ్యంగన స్నానం చేయించే అద్భుత సేవ గురించి ఆలయ అధికారులు పవన్ కళ్యాణ్ కి వివరించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పవన్ కళ్యాణ్ పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం నైరుతిలో ఉన్న వినాయకుడిని దర్శించుకుని, ఆలయ ఆచారాలను అనుసరిస్తూ గుడి వెనుక భాగంలో సాష్టాంగం చేశారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆంజనేయస్వామి, అనంత పద్మనాభ స్వామి, భగవతి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురువాయూర్ ఆలయ ప్రదక్షణలో శ్రీ అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం గురువాయూర్ మేల్ శాంతితోపాటు ఇతర ప్రధాన అర్చకులు పవన్ కళ్యాణ్ ని ఆశీర్వదించి, స్వామివారి కళభం, తదితర ప్రసాదాలు అందజేశారు. పవన్ కళ్యాణ్ కి ఆయుర్వేద థెరపీ చేసిన వైద్యులు ఆయనతోపాటు గురువాయూర్ బాలకృష్ణ స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

# సచివాలయాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్



నిర్భయవార్త ప్రతినిధి : ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు, ముక్కావారిపల్లి సచివాలయాలను కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, సమయపాలన, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలను పరిశీలించి, సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందేలా దరఖాస్తు ప్రక్రియలో ప్రజలకు సహకరించారు. ప్రజలు తెలిపిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

# వాడపల్లిలో శ్రీనివాసం 2 నిర్మాణానికి

## రూ.12కోట్ల టీటీడీ నిధుల విడుదలపై టీటీడీ పాలకమండలి తీర్మానం.

నిర్భయవార్త ప్రతినిధి :ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యేను సత్కరించిన వాడపల్లి దేవస్థానం చైర్మన్ మరియు సభ్యులు.వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయ పాలకమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు.ఎమ్మెల్యే బండారు సూచనతో తిరునామం, పాదరక్షల భద్రత రుసుము పూర్తిగా ఎత్తివేత.పాలకమండలిని అభినందించిన ఎమ్మెల్యే బండారు.కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. వాడపల్లిలో శ్రీనివాసం 2 నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు రూ.12 కోట్లు విడుదల నిమిత్తం టీటీడీ పాలక మండలి తీర్మానం చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి పాలకమండలి సమావేశం పూర్తయిన అనంతరం



చైర్మన్ ముదునూరి వెంకటరాజు, పాలకమండలి సభ్యులు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఎమ్మెల్యేను కలిసి టీటీడీ పాలకమండలి తీర్మానం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఇందుకు కృషిచేసిన ఎమ్మెల్యే బండారును వారు సత్కరించారు. పాలకమండలి సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను ఆయనకు వివరించారు. ఆలయం వద్ద భక్తులకు తిరునామం పెట్టడానికి మరియు భక్తులు పాదరక్షలు భద్రత కోసం వసూలు చేస్తున్న రుసుమును పూర్తిగా తొలగించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచనను అమలు చేస్తున్నట్లు వారు ఎమ్మెల్యేకు తెలిపారు.భక్తుల సౌకర్యార్థం ఇకనుంచి ఆయా రుసుములు పూర్తిగా తొలగిస్తున్నట్లు, ఉచితంగా ఆయా సౌకర్యాలు ఇక నుంచి అందించనున్నట్లు పాలకమండలి సమావేశం నిర్ణయించడం జరిగిందన్నారు. దీనిపై ఎమ్మెల్యే బండారు హర్షం వ్యక్తం చేశారు. శ్రీనివాసం 2 నిర్మాణానికి టీటీడీ నిధులు మంజూరు చేయుటకు టీటీడీ పాలక మండలి తీర్మానం ఆమోదించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# రహదారి వస్తేనే అభివృద్ధి బాట!



**గాజులపేట, ఈలప్రోలు లే అవుట్లకు రూ.80 లక్షల అభివృద్ధి భరోసా**
**అంతర్గత రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శంకుస్థాపన**

ఇబ్రహీంపట్నం,నిర్భయవార్త ప్రతినిధి :ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ముందుగా మౌలిక వసతులు మెరుగుపడాలి. అందులో రహదారులు అత్యంత కీలకం. ప్రజల నిత్యజీవితాన్ని సులభతరం చేయడంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, వ్యాపారం వంటి రంగాలకు రవాణా సౌకర్యం పునాది వేస్తుంది. ఈ దిశగా ఇబ్రహీంపట్నం మండలంలో మరో అభివృద్ధి అడుగు పడింది.గాజులపేట, ఈలప్రోలు లే అవుట్లలో అంతర్గత రహదారుల సమస్యకు పరిష్కారం చూపేందుకు రూ.80 లక్షల డీఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు మైలవరం ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు శంకుస్థాపన చేశారు.రెండు లే అవుట్లకు.. రూ.80 లక్షల నిధులుగాజులపేట లే అవుట్లో రూ.40 లక్షల డీఎంఎఫ్ నిధులతో అంతర్గత రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా ఈలప్రోలు లే అవుట్లో మరో రూ.40 లక్షలతో రహదారి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.రెండు ప్రాంతాల్లో పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు మెరుగైన రాకపోకల సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఇప్పటివరకు రహదారుల సమస్యతో ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారం లభించడంతో స్థానిక నివాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రహదారి కేవలం మార్గం కాదు.. అభివృద్ధికి వారధిరహదారి సౌకర్యం మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడతాయని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు, ఉద్యోగులు తమ కార్యాలయాలకు, ప్రజలు ఆసుపత్రులు, మార్కెట్లకు సులభంగా చేరుకోవడానికి మంచి రహదారులు ఎంతో అవసరమన్నారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రహదారులతో పాటు డ్రైనేజీ, తాగునీరు తదితర సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.ప్రజల అవసరాలకు.. నిధుల సద్వినియోగంప్రజలకు అత్యవసరమైన పనులను గుర్తించి, అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు."ప్రభుత్వ నిధులు ప్రజల సొమ్ము.. వాటి ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చు చేయాలి" అనే లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత ప్రమాణాల మేరకు నిర్మాణాలు చేపట్టి ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా చూడాలని అధికారులకు సూచించారు.




# ప్యారడైజ్ కూడా ఇటుకేనా.. మరి గోడ ఎప్పుడు రెడీ?

అంతేకాదు.. ఏ సినిమా అయినా ఒక ఇటుకేనని క్లారిటీ ఇచ్చారు. అంటే నాని లెక్కలో ది ప్యారడైజ్' ఫైనల్ డెస్టినేషన్ కాదు. తన కెరీర్ అనే పెద్ద గోడలో ఇదొక స్ట్రాంగ్ ఇటుక మాత్రమే అన్నమాట. 'ఒక్కో ఇటుక పేర్చుకుంటూ గోడ కడుతున్నా.. ఆ గోడ ఏంటో రేపు తెలుస్తుంది'.. అంటూ నాని చేసిన ఆ కామెంట్ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ ట్రెండ్ అవుతోంది. ఏ సినిమా గురించి మాట్లాడినా.. ఎక్కడ ఏ అప్డేట్ వచ్చినా.. ఇటుక, గోడ పదాలు వినిపిస్తున్నాయి. రీసెంట్ గా ది ప్యారడైజ్ ప్రెస్ మీట్ లో కూడా వినిపించింది. దీంతో అసలు నాని కడుతున్న ఆ గోడ ఏంటన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ప్రెస్ మీట్ లో 'మీరు ఇటుక ఇటుక పేర్చి గోడ కడుతున్నానని చెప్పారు కదా.. ఆ గోడే ది ప్యారడైజ్ ఏమో అనుకున్నాం' అంటూ మీడియా ప్రశ్నించగా.. నాని ఇచ్చిన ఆన్సర్ మాత్రం సింపుల్ గా ఉంది. ప్యారడైజ్ కూడా ఇటుకేనని చెప్పేశారు. అంతేకాదు.. ఏ సినిమా అయినా ఒక ఇటుకేనని క్లారిటీ ఇచ్చారు. అంటే నాని లెక్కలో ది ప్యారడైజ్' ఫైనల్ డెస్టినేషన్ కాదు. తన కెరీర్ అనే పెద్ద గోడలో ఇదొక స్ట్రాంగ్ ఇటుక మాత్రమే అన్నమాట. ఒక బిడ్డను కోల్పోయి, ఉన్న బిడ్డల్ని చూడలేక..నరక కూపంలో హీరోయిన్ ఆ ఒక్క కామెంట్ తోనే నాని తన కెరీర్ ను ఎలా చూస్తున్నారో చెప్పకనే చెప్పేశారు. ఇక తన 'ఇటుక.. గోడ' డైలాగ్ ఇంతగా వైరల్ అవుతుందని తాను అసలు ఊహించలేదట. ఫ్లోలో అలా చేసిన కామెంట్ ను ప్రతి విషయానికీ వాడుతున్నారని నాని నవ్వుతూ చెప్పుకొచ్చారు. ఎందుకు అంత వైరల్ అవుతుందో తనకే అర్థం కావడం లేదని, అయితే దాన్ని పాజిటివ్ గా యూజ్ చేస్తున్నందుకు హ్యాపీగా ఉందని అన్నారు. నిజానికి నాని కెరీర్ ను చూస్తే ఆ ఇటుక కామెంట్ కరెక్ట్ గానే అనిపిస్తుంది. ఎలాంటి సినిమా బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చిన ఆయన.. క్లాప్ అసిస్టెంట్ గా మొదలుపెట్టి, అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేశారు. ఆ తర్వాత రేడియో జాకీగా తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. అక్కడి నుంచి హీరోగా ఎంట్రీ ఇచ్చి.. ఒక్కో సినిమాతో తన మార్క్ ను పెంచుకుంటూ వచ్చారు. అష్టాచమ్మాతో మొదలైన జర్నీ.. అలా మొదలైంది, ఈగ, భలే భలే మగాడివోయ్, నిన్ను కోరి, ఎంసీఏ వంటి సినిమాలతో మరింత స్ట్రాంగ్ గా మారింది. ఆ తర్వాత పలు చిత్రాలతో నటుడిగా తన రేంజ్ ఏంటో చూపించారు. ఇక దసరాతో



మాత్రం నాని మాస్ ఇమేజ్ కు స్ట్రాంగ్ ఫౌండేషన్ పడింది. ఇప్పుడు ది ప్యారడైజ్ తో అదే మాస్ జోనర్ ను మరింత బిగ్ రేంజ్ లో చూపించేందుకు రెడీ అవుతున్నారు. నాని లుక్, రోల్, సినిమా వరల్డ్ .. ఈసారి మరింత రఫ్ గా, వైల్డ్ గా ఉండబోతున్నాయన్న హింట్స్ ఇప్పటికే వచ్చేశాయి. అందుకే ఇప్పుడు అసలు ప్రశ్న ప్యారడైజ్ హిట్ అవుతుందా? అనేది కాదు. నాని కడుతున్న ఆ గోడలో తర్వాత ఇటుక ఏంటి? అనేదే. ఇక నాని మాటల్లోనే చెప్పాలంటే.. ప్యారడైజ్ కూడా ఓ ఇటుకే. మరి ఆ గోడ ఎప్పుడు రెడీ అవుతుంది? అన్నది తెలియాలంటే ఇంకొన్ని ఇటుకలు పేర్చాల్సిందేమో!

# బాలీవుడ్‌లో శ్రీలీల.. కార్తీక్ ఆర్యన్‌తో ముగించేసినట్టేనా?

టాలీవుడ్‌లో అత్యంత వేగంగా స్టార్‌డమ్ అందుకని క్రేజీ హీరోయిన్‌గా మారిన శ్రీలీల.. ఇప్పుడు అదే స్థాయిలో బాలీవుడ్‌లోనూ తన పాపులారిటీని పెంచుకుంటోంది.టాలీవుడ్‌లో అత్యంత వేగంగా స్టార్‌డమ్ అందుకని క్రేజీ హీరోయిన్‌గా మారిన శ్రీలీల.. ఇప్పుడు అదే స్థాయిలో బాలీవుడ్‌లోనూ తన పాపులారిటీని పెంచుకుంటోంది. ఉత్తరాది ప్రేక్షకులను ప్రత్యేకించి జెన్ జీ యూత్‌ను మెచ్చే గ్లోబల్ స్టార్‌గా ఎదగాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆరంభంలోనే అవకాశం దక్కించుకుని.. అక్కడ వరుస



అవకాశాలు అందుకునేందుకు సిద్ధమవుతోంది. బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ .. ప్రతిభావంతుడైన దర్శకుడు అనురాగ్ బసు కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న భారీ లవ్ అండ్ మ్యూజికల్ ఎంటర్‌టైనర్ చిత్రం కోసం శ్రీలీల ఇటీవల తిరిగి ముంబైలో షూటింగ్ ప్రారంభించారు. పింక్‌విల్లా కథనం ప్రకారం.. శ్రీలీల తన సన్నివేశాల చిత్రీకరణను ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి బిజీగా పాల్గొంటున్నారు. ఈ డ్రీమ్ ప్రాజెక్ట్ తోనే ఈ బ్యూటీ హిందీ చిత్రసీమలో అధికారికంగా అడుగుపెడుతుండటం విశేషం.ఇప్పటికే హీరో కార్తీక్ ఆర్యన్‌కు సంబంధించిన మెజారిటీ భాగం షూటింగ్ పూర్తయినట్లు తెలుస్తోంది. ప్రారంభంలో ఈ చిత్రాన్ని ప్రఖ్యాత ఫ్రాంచైజీ అయిన -ఆషిఖి-కి కొనసాగింపు భాగంగా మీడియాలో భావించినా... ఇది ఆ ఫ్రాంచైజీకి ఎలాంటి సంబంధం లేని ఒక ప్యూర్ ఒరిజినల్ లవ్ స్టోరీ అని చిత్ర బృందం స్పష్టం చేసింది. తాజా కథనాల ప్రకారం ఈ చిత్రానికి -తూ మేరీ జిందగీ హై- అనే టైటిల్‌ను ఖరారు చేసే ఆలోచనలో ఉన్నారు. ఈ చిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ప్రీతమ్ స్వరాలు సమకూరుస్తుండగా... కథనంలో పాటలే అత్యంత కీలకమైన పాత్రను పోషించనున్నాయి. ఇక ఈ సినిమా కథాంశం విషయానికొస్తే... ఇది -ఆషికి- ఫ్రాంచైజీ భావజాలానికి దూరంగా... ఆధునిక కాలానికి తగినట్టుగా తీర్చిదిద్దిన తీవ్రమైన భావోద్వేగాలు, ప్రేమ, విరహం కలబోసిన ఒక సరికొత్త రొమాంటిక్ డ్రామాగా ఉండబోతోంది. -ఆషిఖి- సిరీస్‌లోని పాత మూస పద్ధతులను అనుసరించకుండా.. దర్శకుడు అనురాగ్ బసు తనదైన శైలిలో విజువల్ గ్రాండియారిటీ.. మ్యూజికల్ మ్యాజిక్ మేళవించి పూర్తిగా ఒక ఒరిజినల్ కథతో అందంగా రూపొందిస్తున్నారు. విడిపోయిన ఇద్దరు ప్రేమికుల మధ్య సాగే భావోద్వేగ ప్రయాణం .. మ్యూజిక్ బ్యాక్‌డ్రాప్ ఈ కథకు ప్రధాన బలమని సమాచారం. శ్రీలీల ప్రస్తుతం టాలీవుడ్‌లో పవన్ కల్యాణ్‌తో చేసిన -ఉస్తాద్ భగత్ సింగ్- చిత్రంతో పాటు -ఓమ్ చాప్టర్ 1: ఉధిరం - ది బ్లడ్ వుడ్- అనే విభిన్నమైన ప్రాజెక్ట్‌లో నటిస్తోంది. మరోవైపు కార్తీక్ ఆర్యన్ లైనప్‌లో నాగ్‌జిల్లా, భూల్ భులయా 4 వంటి భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. ఎన్నో అంచనాలు నెలకొల్పిన కార్తీక్-శ్రీలీలల ఈ భారీ మ్యూజికల్ లవ్ స్టోరీ 2026 నాటికి థియేటర్లలోకి వచ్చి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

# రూ.2 కోట్ల సినిమా.. త్రివిక్రమ్ చేతికి వచ్చేసరికి రూ.200 కోట్లు!

జాబ్స్ జీవితంపై ఈ ఆధ్యాత్మిక ప్రయాణం ప్రభావం చూపిందనే విషయం చదివిన అనుప్రియకు అక్కడి నుంచే నీమ్ కరోలీ బాబాపై ఆసక్తి మొదలైంది. హనుమాన్ అంశ్ తెలుగు రిలీజ్ అనౌన్స్‌మెంట్ చూస్తే ప్లాన్ పెద్దగానే ఉన్నట్లు తెలుస్తోంది. నెల రోజుల క్రితం ఈ సినిమా పరిస్థితి పూర్తిగా వేరు. దాదాపు రూ.2 కోట్లలో తీసిన ఈ సినిమా మొదటి రోజు కేవలం రూ.10 లక్షల దగ్గరే ఆగింది. మొదటి వారం మొత్తం కలిపినా రూ.1.08 కోట్లే వచ్చింది. ఇలాంటి ఓపెనింగ్ చూసినప్పుడు సినిమా ఇంత దూరం వస్తుందని ఎవరూ ఊహించి ఉండరు. 2 అసలు ఈ సినిమా వెనుక ఉన్న అనుప్రియ నగర్ వయసు 21 ఏళ్లు మాత్రమే. యూకేలో ఎకనామిక్స్ చదువుతూ మూడు




సంవత్సరాలు పార్ట్ టైమ్ జాబ్స్ చేసి దాచుకున్న డబ్బును ఈ ప్రాజెక్ట్‌లో పెట్టింది. సినిమా రంగంలో ముందుగా అనుభవం కూడా లేదు. జ్యూరిచ్‌లో ఉద్యోగం కూడా వచ్చినా, 2025లో ఇండియాకు వచ్చి నీమ్ కరోలీ బాబా కథతో సినిమా చేయడంలో భాగమైంది.అనుప్రియకు నీమ్ కరోలీ బాబా గురించి ఆసక్తి రావడానికి స్టీవ్ జాబ్స్ కూడా ఒక కారణం. జాబ్స్ జీవితంపై ఈ ఆధ్యాత్మిక ప్రయాణం ప్రభావం చూపిందనే విషయం చదివిన అనుప్రియకు అక్కడి నుంచే నీమ్ కరోలీ బాబాపై ఆసక్తి మొదలైంది. చదువులో భాగంగా ఆయన గురించి తెలుసుకుంటూ చివరకు బాబా జీవితంపై మరింత సమాచారం సేకరించింది. ఆ తర్వాత విశాల్ చతుర్వేది దర్శకత్వంలో హనుమాన్ అంశ్ రూపుదిద్దుకుంది. పెద్ద స్టార్లు, భారీ సెట్లు, పెద్ద ప్రమోషన్లు లేకుండానే సినిమా ఆగస్టు 7న హిందీలో విడుదలైంది. మొదట కేవలం 25 స్క్రీన్స్‌తో మొదలైన రన్, తర్వాత ప్రేక్షకుల టాక్‌తో దేశవ్యాప్తంగా వేల షోల వరకు పెరిగింది. మొదటి రెండు వారాలు కలెక్షన్స్ చాలా నెమ్మదిగానే వెళ్లాయి. కానీ మూడో, నాలుగో వారానికి పరిస్థితి మారిపోయింది. షోలు పెరిగాయి, వసూళ్లు కూడా ఒక్కసారిగా జంప్ అయ్యాయి. సెప్టెంబర్ 11 నాటికి ఇండియాలో రూ.193 కోట్లకు పైగా గ్రాస్ వచ్చింది. ఇప్పుడు రూ.200 కోట్ల మార్క్ కూడా దాటింది. ఓవర్సీస్ రిలీజ్ కూడా ఈ వారమే మొదలైంది. రెండు కోట్ల బడ్జెట్‌తో మొదలైన సినిమా నెల రోజుల్లోనే వంద రెట్లు రేంజ్‌కు వెళ్లడం వల్లే తెలుగు ఇండస్ట్రీ ఫోకస్ కూడా దీనిపై పడింది. ఇప్పుడు హనుమాన్ అంశ్ సెప్టెంబర్ 18న తెలుగులో విడుదల కానుంది. త్రివిక్రమ్ సమర్పణలో, సాయి సౌజన్య నేతృత్వంలోని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేస్తోంది. హిందీలో ఇప్పటికే భారీ రన్ చూసిన తర్వాత తెలుగు వెర్షన్ రావడం వల్ల ఇక్కడ మొదటి రోజు నుంచే సినిమాకు గుర్తింపు దొరికే ఛాన్స్ ఉంది. మరో వైపు హనుమాన్ అంశ్‌ను మరో లెవెల్ కు తీసుకు వెళ్లాలని చూస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే దీన్ని ట్రైలజీగా తీసుకెళ్లాలని భావిస్తున్నారు. రెండో భాగంపై పని మొదలుపెట్టే ముందు కొంత గ్యాప్ తీసుకుంటామని నిర్మాతలు చెప్పారు. యూకేలో పార్ట్ టైమ్ జాబ్స్ చేసి దాచుకున్న డబ్బుతో మొదలైన అనుప్రియ ప్రయాణం, ఇప్పుడు త్రివిక్రమ్ సమర్పణలో తెలుగు రిలీజ్ వరకు వచ్చేసింది. ఇక తెలుగులో ఎంతవరకు క్లిక్ అవుతుందో చూడాలి.

# సడెన్ గా 'రోబో' రీరిలీజ్ కి పెరుగుతున్న డిమాండ్..!

ఇండియన్ సినిమా వద్ద వచ్చిన పలు అవుట్ స్టాండింగ్ చిత్రాల్లో ఇండియన్ జేమ్స్ కేమెరూన్ శంకర్ తెరకెక్కించిన




భారీ చిత్రంని 'రోబో' కూడా ఒకటి. 2010 లోనే పాన్ ఇండియా సినిమా రేంజ్ పెంచిన ఈ చిత్రంలో సూపర్ స్టార్ రజినీకాంత్ స్టార్డం తోడయ్యి ఇండియన్ సినిమాని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లింది.ఇక అప్పట్లోనే 300 కోట్లకి పైగా గ్రాస్ ని అందుకున్న ఈ చిత్రం రీరిలీజ్ అయితే చూద్దాం అని చాలా మంది ఎదురు చూస్తున్నారు. కానీ ఇంట్రెస్టింగ్ గా ఈ గత కొన్ని రోజులు నుంచి సోషల్ మీడియాలో సడెన్ గా అందరిలో ఇంట్రెస్ట్ పెరిగిపోయింది. సినిమాలో చూపించే అడ్వాన్స్ ఎలిమెంట్స్ అలాగే యాక్షన్ ఎపిసోడ్స్ వంటివి చాలా మంది పోస్ట్ చేస్తూ ఈ సినిమా రీరిలీజ్ ని డిమాండ్ చేస్తున్నారు.అది కూడా సాదా సీదా రీరిలీజ్ కాకుండా అన్ని ప్రీమియం ఫార్మాట్ లలో ఈ ఎపిక్ చిత్రాన్ని రీరిలీజ్ చేయాలనే మాట ఇప్పుడు ఎక్కువగా వినిపిస్తుంది. ఇలాంటి ఒక బిగ్గెస్ట్ సైఫై యాక్షన్ సినిమాకి, ఆ గ్రాండియర్ కి కేవలం 4కే రీరిలీజ్ సరిపోదని సన్ పిక్చర్స్ ఏదోకటి చేసి ఈ ఎపిక్ వండర్ ని గ్రాండ్ గా రీరిలీజ్ చేయాలనే కామెంట్స్ ఇపుడు అధికం అవుతున్నాయి.మొదట తెలుగు యువత ఈ సినిమా పట్ల ఆసక్తి చూపించి స్టార్ట్ చేయగా అక్కడ నుంచి ఈ రీరిలీజ్ టాపిక్ మరింత వైరల్ గా మారింది. మరి ఈ క్రేజీ చిత్రం రీరిలీజ్ విషయంలో సన్ పిక్చర్స్ ఎలాంటి డెసిషన్ తీసుకుంటారో చూడాలి. ఇక శంకర్ ప్రైమ్ టైంలో చేసిన ఈ సినిమాకి ఏ ఆర్ రెహమాన్ కంప్లీట్ హాలీవుడ్ లెవెల్ సంగీతం అందించగా ఐశ్వర్య రాయ్ హీరోయిన్ గా నటించింది.




# 'సంబరాల ఏటి గట్టు'కి ఫైనల్ వర్క్ స్టార్ట్ చేసిన సాయి తేజ్!

మెగా యంగ్ హీరో సాయి దుర్గ తేజ్ హీరోగా నటిస్తున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం సంబరాల ఏటి గట్టు కోసం అందరికీ తెలిసిందే. దర్శకుడు రోహిత్ కెపి తెరకెక్కించిన ఈ భారీ యాక్షన్ చిత్రం గత ఏడాదిలోనే విడుదల కావాల్సి ఉంది, కానీ ఈ చిత్రం పలు కారణాలు చేత ఆలస్యం అవుతూ వచ్చింది. కానీ ఫైనల్ గా ఈ రానున్న సంక్రాంతి రేస్ లో విడుదల ఖరారు చేసుకుంది.ఇక ఈ సినిమాకి ఫైనల్ వర్క్ స్టార్ట్ చేసినట్టుగా సాయి తేజ్ తెలిపాడు. నిన్నటి నుంచే సినిమా డబ్బింగ్ ని మొదలు పెట్టినట్టుగా డబ్బింగ్ స్టూడియో నుంచి పూజా కార్యక్రమాలు వీడియో షేర్ చేసి రివీల్ చేసాడు. దీనితో ఈసారి సినిమా రావడం పక్కా అని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రంలో హీరోయిన్ గా ఐశ్వర్య లేక్ష్మి నటించింది. అలాగే అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని హను మాన్ మేకర్స్ భారీ వ్యయంతో నిర్మాణం వహించారు.



Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197